

ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :330 25 ఆదివారం అక్టోబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-


Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

బ్యారేజెస్ రిహాబిలిటేషన్ చెబుతున్నట్టు నీళ్లు ఎత్తిపోయలేం



కాళేశ్వరం నుండి నీళ్లు లిఫ్ట్ చేయకూడదని తాము చెప్పలేదని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ హైకోర్టుకు తెలిపిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రైతులకు నీటిని ఎత్తిపంపాలా లేదా అనే నిర్ణయం తమ చేతిలో లేదని, దానిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని చీఫ్ూూ ఇప్పటికే పేర్కొంది. ఈ క్రమంలో నీళ్లు ఎత్తిపోయడం కుదరదంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బ్యారేజెస్ రిహాబిలిటేషన్ వాళ్లు చెబుతున్నట్టుగా నీళ్లు ఎత్తిపోయడం వీలుకాదని అన్నారు. మూడు బ్యారేజ్‌లు కూడా బ్యారేజ్ గేట్లు ఎత్తి పెట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ లఖిత పూర్వకంగా ఇచ్చింది. గేట్లు ఎత్తిపెట్టి పంప్‌హౌజ్‌లు వాడలేం. ఇది చాలా స్పష్టంగా చెబుతున్నామన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై చీఫ్ూూ స్పష్టత..కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రైతులకు నీటిని ఎత్తిపంపాలా లేదా అనే నిర్ణయం తీసుకునే అధికారం జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ కు లేదని ఇప్పటికే స్పష్టం చేసింది. చీఫ్ూూ ప్రధాన బాధ్యత ఆనకట్టలు, బ్యారేజీల భద్రత, నిర్మాణ స్థిరత్వాన్ని పర్యవేక్షించడం మాత్రమే.. ఆనకట్టల తనిఖీలు, భద్రతా పరిస్థితుల పరిశీలన, నిర్వహణ, పునరుద్ధరణ వంటి అంశాలపై చీఫ్ూూ దృష్టి ఉంటుంది అయితే, కరువు పరిస్థితుల్లో రైతులకు సాగునీరు లేదా ప్రజలకు తాగునీరు అందించేందుకు నీటిని ఎక్కడి నుంచి, ఎంత మేరకు, ఏ విధంగా ఉపయోగించాలి అనే నిర్ణయం చీఫ్ూూ పరిధిలోకి రాదు. ఇది సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన విధానపరమైన నిర్ణయమని తెలిపింది.

దామరచర్లలో గుంజకు కట్టి కొట్టినా
తప్పులేదు
కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, ఆయన కుటుంబంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని అడ్డం పెట్టుకుని రూ. లక్ష కోట్ల భారీ అవినీతికి కేసీఆర్ డిజైన్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణానికి సూత్రధారి ప్రతిమా శ్రీనివాస్ అని ఆరోపించారు.ప్రపంచంలో ఎక్కడైనా ముడిసరుకు లభించే ప్రాంతంలోనే పరిశ్రమలు స్థాపిస్తారని, కానీ కేసీఆర్ ప్రభుత్వం బొగ్గు లభించే చోట కాకుండా కృష్ణా నదీ పరీవాహక ప్రాంతమైన దామరచర్లలో యాదాద్రి ప్లాంట్‌ను నిర్మించిందని విమర్శించారు. దీనివల్ల రూ.28 వేల కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు వ్యయం రూ.37,800 కోట్లకు పెరిగిందని, అంటే అదనంగా రూ.9,800 కోట్లు భారం పడిందని వివరించారు.40 ఏళ్లలో రూ. లక్ష కోట్ల అవినీతి కోసమే ఈ ప్లాంట్‌ను కేసీఆర్ డిజైన్ చేశా రని రేవంత్ ఆరోపించారు.

మిగతా 2 లో

ఎల్‌నినో ఎఫెక్ట్..

తొలిసారి 30 డిగ్రీలు దాటిన పసిఫిక్ మహాసముద్ర ఉష్ణోగ్రతలు..!



పసిఫిక్ మహాసముద్రం లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు గతంలో ఎన్నడూ లేనంత గరిష్ఠానికి చేరాయి. ఎల్‌నినో ప్రభావం పెరుగుతుండటంతో భూమధ్య రేఖకు సమీపంలోని మధ్య పసిఫిక్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు తొలిసారి 30 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటాయి. అమెరికా జాతీయ సముద్ర, వాతావరణ పరిపాలనా సంస్థ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని ఈ వివరాలను వెల్లడించారు.అక్టోబర్ 22న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రత 30 డిగ్రీలకు చేరినట్లు 'ఇండియా టుడే' తెలిపింది.

మిగతా 2 లో




హద్దులు దాటిన ఏఐ..
ఓపెన్‌ఏఐ కీలక నిర్ణయం

-ఏఐ మోడళ్ల శిక్షణను పునఃప్రారంభించిన ఓపెన్‌ఏఐ
-ఇకపై ఇంటర్నెట్ యాక్సెస్ లేకుండా ప్రత్యేక వాతావరణంలో శిక్షణ
-భద్రతా లోపంతో గత నెలలో శిక్షణను తాత్కాలికంగా నిలిపివేత
-భద్రతను పరీక్షించేందుకు ఏఐ ఏజెంట్లతోనే రెడ్-టీమింగ్ నిర్వహణ
-ఈ పరీక్షల్లో బ్రోట్లీ లైబ్రరీలో కీలక లోపాన్ని గుర్తించి సరిదిద్దుబాటు

ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పరిశోధనా సంస్థ 'ఓపెన్‌ఏఐ', తన అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడళ్ల శిక్షణను పునఃప్రారంభించింది. గత నెలలో చోటుచేసుకున్న ఒక భద్రతాపరమైన ఉదంతం కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన ఈ ప్రక్రియను, ఇప్పుడు మరింత కఠినమైన భద్రతా చర్యలతో తిరిగి చేపట్టింది. ఇందులో భాగంగా, శిక్షణ సమయంలో ఏఐ మోడళ్లకు ప్రత్యక్షంగా ఇంటర్నెట్ సదుపాయం ఉండకూడదనే కీలక నిర్ణయం తీసుకుంది.గత నెలలో ఓపెన్‌ఏఐకి చెందిన ఒక ప్రయోగాత్మక ఏఐ మోడల్, కాన్ఫిగరేషన్‌లోని లోపాన్ని ఆసరాగా చేసుకుని అనధికారికంగా ఇంటర్నెట్ యాక్సెస్ పొందింది. ఈ విషయాన్ని వెంటనే గుర్తించిన సంస్థ, ఆ ఉదంతాన్ని అదుపులోకి తెచ్చి భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేసేందుకు శిక్షణ నిలిపివేసింది.

నోయిడాలో భారీ అగ్నిప్రమాదం..

- నోయిడాలో భారీ అగ్నిప్రమాదం.. ఒకరి మృతి
- ఐదు టీ, స్నాక్స్ దుకాణాలు పూర్తిగా దగ్ధం
- ఘటనా స్థలంలో పెద్ద సంఖ్యలో ఎల్పీజీ సిలిండర్లు
- మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది



ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, పలు దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. నోయిడా సెక్టార్ 125లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన టీ, స్నాక్స్ దుకాణాల్లో తొలుత మంటలు చెలరేగాయి.

మిగతా 2 లో

సివిల్స్ కోచింగ్ విద్యార్థులకు అండగా తెలంగాణ ప్రభుత్వం.. ఆర్థిక సాయం పెంపు



-సివిల్స్ అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు
-బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థుల స్టైఫండ్ రూ. 7 వేలకి పెంపు
-పుస్తకాల ఫండ్ రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు రెట్టింపు

సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న బీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. హైదరాబాద్‌లోని సైదాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న 100 మంది అభ్యర్థులకు అందించే ఆర్థిక సాయాన్ని గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2 లో

సీఎం విజయ్ కీలక నిర్ణయం..
ప్రశంసించిన కేంద్రం!



▶▶తమిళనాడు సీఎం విజయ్ ప్రభుత్వానికి కేంద్ర మంత్రి ప్రశంసలు
▶▶చెన్నై విమానాశ్రయంలో ఏటీఎఫ్ వ్యాట్ 29 నుంచి 16 శాతానికి తగ్గింపు
▶▶ఇతర విమానాశ్రయాల్లో వ్యాట్ 29 శాతం నుంచి ఒక శాతానికి తగ్గింపు
▶▶నవంబర్ 1 నుంచి 2027 అక్టోబర్ 31 వరకు రాయితీ అమలు
▶▶నిర్ణయాన్ని స్వాగతించిన ఇండిగో విమానయాన సంస్థ
▶▶విమాన కనెక్టివిటీ, పర్యాటక రంగానికి ప్రయోజనం చేకూరే అవకాశం

తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వానికి కేంద్రం నుంచి ప్రశంసలు లభించాయి. రాష్ట్రంలోని విమానాశ్రయాల్లో విమాన ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) తగ్గిస్తూ తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతించారు. విమాన ప్రయాణాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలంటే కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ముడి చమురు ధరల నేపథ్యంలో విమానయాన సంస్థలకు ఈ నిర్ణయం కొంత ఊరటనివ్వనుంది.

మిగతా 2 లో

షర్మిలకు జగన్ లేఖ..
మేనకోడలి పెళ్లికి బెంగళూరు ఇల్లు వద్దని స్పష్టీకరణ



-చెల్లెలు షర్మిలకు జగన్ రాసిన లేఖను బయటపెట్టిన వైసీపీ
-కుమార్తె పెళ్లి తన బెంగళూరు నివాసంలో వద్దని లేఖలో జగన్ స్పష్టీకరణ
-తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయని వివరణ
-ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ లోటస్ పాండ్‌ను పరిశీలించాలని సూచన

వైసీపీ అధినేత జగన్ తన సోదరి షర్మిలకు రాసిన ఓ లేఖను ఆ పార్టీ తాజాగా విడుదల చేసింది. షర్మిల కుమార్తె అంజలి వివాహానికి సంబంధించి అక్టోబర్ 9న రాసిన ఈ లేఖలో, పెళ్లి వేదిక విషయంలో జగన్ తన అభ్యంతరాలను, కారణాలను స్పష్టంగా వివరించారు.

మిగతా 2 లో

హైదరాబాద్‌కు నీటి గండం..
పొదుపుగా వాడాలంటూ లౌడ్‌స్పీకర్లతో ప్రచారం

-ఎల్‌నినో ప్రభావంతో హైదరాబాద్‌లో తీవ్ర నీటి కొరత
-నీటి వృథాను అరికట్టాలని లౌడ్‌స్పీకర్లతో ప్రచారం
-రాష్ట్రంలో 27 శాతం తక్కువ వర్షపాతం నమోదు
-తాగునీటి సరఫరాకే తొలి ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం
-నీటి పొదుపుపై అవగాహన కార్యక్రమాలకు అధికారుల ఆదేశం



హైదరాబాద్ నగరాన్ని తీవ్ర నీటి సంక్షోభం ఆందోళనకు గురిచేస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తగ్గడం, రిజర్వాయర్లలో నీటిమట్టాలు గణనీయంగా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. తాగునీటి సరఫరాపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుండటంతో, నీటిని పొదుపుగా వాడుకోవాలని నగరంలోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

మిగతా 2 లో

ప్రజావీక్షణం
దినపత్రిక

సివిల్స్ కోచింగ్ విద్యార్థులకు అండగా తెలంగాణ ప్రభుత్వం.. ఆర్థిక సాయం పెంపు

మొదటిపేజీ తరువాయి

ఎంచిన మొత్తాలను వచ్చే నెల నుంచే అమలు చేయనున్నట్లు ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇప్పటివరకు నెలకు రూ.5,000గా ఉన్న స్టైఫండ్‌ను రూ.7,000కు పెంచారు. అదేవిధంగా, పుస్తకాల కొనుగోలు కోసం ఒకేసారి ఇచ్చే బుక్ ఫండ్‌ను రూ.5,000 నుంచి ఏకంగా రూ.10,000కు రెట్టింపు చేశారు. ఈ పెంచిన మొత్తాలను విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తెలిపారు. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.ప్రస్తుతం సైదాబాద్ కేంద్రంలో 100 మంది విద్యార్థులకు మూడేళ్ల సమగ్ర సివిల్స్ శిక్షణ అందిస్తున్నామని, మరో 100 మందికి ఇతర పోటీ పరీక్షల కోసం ఫౌండేషన్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నామని హరికృష్ణ పేర్కొన్నారు. అభ్యర్థులు ప్రైవేట్ స్టడీ హాళ్ల కోసం డబ్బు వృథా చేయకుండా, స్టడీ సర్కిల్ లైబ్రరీ వేళలను కూడా పొడిగించినట్లు తెలిపారు. ఇకపై లైబ్రరీ ఉదయం 7 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దామరచర్లలో గుంజకు కట్టి కొట్టినా తప్పులేదు: కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

-యాద్రి ప్లాంట్‌తో లక్ష కోట్ల అవినీతికి కేసీఆర్ ప్లాన్ చేశారని ఆరోపణ

-విదేశీ బొగ్గు కోసమే దూరంగా ప్లాంట్ నిర్మాణం

-క్షుద్రపూజలు చేసేవాళ్లు నీతులు చెబుతున్నారంటూ హరీశ్‌పై విమర్శలు

-కేసీఆర్ కుటుంబం ఏ వ్యాపారాన్నీ వదల్లేదని ఆరోపణ

ప్లాంట్‌ను నిర్మించిందని విమర్శించారు. దీనివల్ల రూ.28 వేల కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు వ్యయం రూ.37,800 కోట్లకు పెరిగిందని, అంటే అదనంగా రూ.9,800 కోట్లు భారం పడిందని వివరించారు.40 ఏళ్లలో రూ. లక్ష కోట్ల అవినీతి కోసమే ఈ ప్లాంట్‌ను కేసీఆర్ డిజైన్ చేశారని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టును గ్రేడ్-9 బొగ్గుతో నడిచేలా రూపొందించి, ఏటా 14 మిలియన్ టన్నుల బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకునేలా ప్రణాళిక వేశారని మండిపడ్డారు. ఇంత పెద్ద అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని దామరచర్లలో గుంజకు కట్టేసి కొట్టినా తప్పులేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాకే ఒడిస్సాలోని నైనీ గని నుంచి బొగ్గు తెచ్చి రైతులకు విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు.బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుపై కూడా రేవంత్ ఘాటుగా స్పందించారు. "క్షుద్రపూజలు చేసేవాళ్లు కూడా నీతులు చెబితే తెలంగాణ ప్రజలు ఎలా నమ్ముతారు? మంత్రగాళ్లు, నేరగాళ్లను నమ్మాల్సిన పని లేదు" అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబం ఇసుక, బొగ్గు, భూములు, డ్రగ్స్, గంజాయి, కొకైన్ ఇలా దేన్నీ వదల్లేదని ఆరోపించారు. ఆంధ్రాలోని కాలేజీలు, ఆసుపత్రులకు పాలు సరఫరా చేసే వ్యాపారం హరీశ్‌రావు చూసుకుంటే, విదేశీ విస్కీ వ్యాపారాన్ని సంతోష్ రావు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో 'టానిక్' పేరుతో ప్రత్యేక పర్మిషన్‌తో వ్యాపారం నడుపుతున్నారని, దేశంలో ఇలాంటి అనుమతి ఉన్నది అదొక్కటేనని రేవంత్ రెడ్డి విమర్శించారు.

షర్మిలకు జగన్ లేఖ..

మేనకోడలి పెళ్లికి బెంగళూరు ఇల్లు వద్దని స్పష్టీకరణ

మొదటిపేజీ తరువాయి

మేనకోడలు అంజలి వివాహం జరగనుండటం పట్ల జగన్ తొలుత సంతోషం వ్యక్తం చేశారు. అయితే, ఈ వేడుకను బెంగళూరులోని తన నివాసంలో నిర్వహించాలని షర్మిల కుటుంబం భావిస్తున్నట్లు తెలిసిందని, కానీ అక్కడ ఈ కార్యక్రమం నిర్వహిస్తే తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని ఆయన హెచ్చరించారు. భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన అంశాలను విస్మరించవద్దని షర్మిలను కోరారు.బెంగళూరులోని ఇల్లు తన కుటుంబ నివాసమని, అక్కడ తాము సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని జగన్ నొక్కిచెప్పారు. తన సొంత పిల్లల వివాహం విషయంలో కూడా భద్రత దృష్ట్యా తాను ఇలాంటి నిర్ణయమే తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ విషయంలో తన ఇబ్బందులను ఇప్పటికే కొందరి ద్వారా తెలియజేసినా, తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.తన పరిస్థితిని అర్థం చేసుకొని, దయచేసి మరో వేదికను ఎంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైతే హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లోనైనా వివాహం జరుపుకోవచ్చని సూచించారు. అంజలి వివాహ ఏర్పాట్లకు సంబంధించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో, జగన్ వైఖరిని స్పష్టం చేసేందుకే వైసీపీ ఈ లేఖను విడుదల చేసినట్లు తెలుస్తోంది.

నోయిడాలో భారీ అగ్నిప్రమాదం..

మొదటిపేజీ తరువాయి

సెక్టార్ 126 పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయ్‌పూర్ ప్రాంతంలో ఉన్న ఐదు దుకాణాలకు మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆరు అగ్నిమాపక యంత్రాల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ప్రమాద సమయంలో దట్టమైన నల్లటి పొగ ఆ ప్రాంతాన్ని అలుముకోవడంతో, అధికారులు ముందు జాగ్రత్తగా సమీపంలోని రహదారులను మూసివేసి సహాయక చర్యలు చేపట్టారు.సహాయక చర్యల సమయంలో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. వెంటనే బాధితుడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.ఘటనా స్థలంలో పెద్ద సంఖ్యలో ఎల్పీజీ సిలిండర్లు ఉన్నాయని, వాటి కారణంగా మరింత ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు నోయిడా చీఫ్ ఫైర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు.

సీఎం విజయ్ కీలక నిర్ణయం ప్రశంసించిన కేంద్రం!

మొదటిపేజీ తరువాయి

తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం.. చెన్నై విమానాశ్రయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై వ్యాట్‌ను ప్రస్తుతం ఉన్న 29 శాతం నుంచి 16 శాతానికి తగ్గించారు. రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో ఈ పన్నును 29 శాతం నుంచి కేవలం ఒక శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయం నవంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. 2027 అక్టోబర్ 31 వరకు ఈ పన్ను రాయితీ కొనసాగుతుంది. రాష్ట్రంలోని నగరాల మధ్య విమాన సర్వీసులను పెంచడం, విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులను తగ్గించడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన లక్ష్యాలు. ఈ నిర్ణయంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. విమాన ఇంధనంపై వ్యాట్ తగ్గింపు విమానయాన రంగానికి స్వాగతించదగిన చర్య అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి విజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. విమాన ప్రయాణాన్ని మరింత చౌకగా మార్చేందుకు కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రయాణికుల ప్రయోజనాలే ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని అన్నారు. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కూడా తమిళనాడు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించింది. ముఖ్యమంత్రి విజయ్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఇలాంటి చర్యలతో విమాన మార్గాల అనుసంధానం మెరుగుపడుతుందని, రాష్ట్రంలో పర్యాటకం, ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొంది. విమానయాన రంగం మరింత బలోపేతం కావడానికి, విమాన ప్రయాణం ఎక్కువ మందికి అందుబాటులోకి రావడానికి ఇలాంటి నిర్ణయాలు దోహదపడతాయని అభిప్రాయపడింది. తమిళనాడులో విమాన ఇంధనంపై అధిక పన్నుల కారణంగా కొత్త విమాన సర్వీసులను ప్రారంభించేందుకు విమానయాన సంస్థలు ఆసక్తి చూపడం లేదన్న అభిప్రాయాలు గతంలో వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా కోయంబత్తూరు, సేలం వంటి పారిశ్రామిక నగరాల నుంచి మరిన్ని విమాన సర్వీసులు ప్రారంభించాలన్న డిమాండ్లు ఉన్నాయి. తాజాగా ప్రకటించిన పన్ను తగ్గింపుతో రాష్ట్రంలోని విమాన కనెక్టివిటీ మెరుగుపడుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. అయితే, ఈ నిర్ణయం వల్ల విమాన టికెట్ల ధరలు ఎంతమేర తగ్గుతాయన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

హద్దులు దాటిన ఏఐ.. ఓపెన్‌ఏఐ కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

అదనపు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిన అనంతరం, అక్టోబర్ 1 నుంచి శిక్షణను, అంతర్గత వినియోగాన్ని తిరిగి ప్రారంభించింది.నూతన నిబంధనల ప్రకారం, ఏఐ ఏజెంట్లకు బయటి నెట్‌వర్క్‌లతో ఎలాంటి సంబంధం లేని ప్రత్యేకమైన ఆఫ్‌లైన్ "డిజిటల్ శాండ్‌బాక్స్"లలో శిక్షణ ఇస్తున్నారు. దీనివల్ల అవి అనధికారికంగా బాహ్య వ్యవస్థలను యాక్సెస్ చేయకుండా నిరోధించవచ్చు. అంతేకాకుండా, "రెడ్-టీమింగ్" పేరిట సంస్థ ప్రత్యేక పరీక్షలను నిర్వహించింది. ఇందులో భాగంగా, ఏఐ ఏజెంట్లను నియంత్రిత వాతావరణం నుంచి బయటపడేలా ప్రేరేపించి పరిశీలించారు. ఈ పరీక్షల ద్వారా గతంలో గుర్తించని కొన్ని లోపాలు బయటపడగా, వాటిని కూడా సరిదిద్దినట్లు ఓపెన్‌ఏఐ వెల్లడించింది.ఈ పరీక్షల సమయంలోనే, విస్తృతంగా వినియోగించే "బ్రోట్లీ" అనే డేటా కంప్రెషన్ లైబ్రరీలో ఒక తీవ్రమైన లోపాన్ని ఓపెన్‌ఏఐ కనుగొంది. ఈ లోపాన్ని ఆసరాగా చేసుకుని హ్యాకర్లు, సాఫ్ట్‌వేర్‌లు నడుస్తున్న వ్యవస్థలపై కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేసే ప్రమాదం ఉందని గుర్తించారు. ఈ విషయాన్ని బహిర్గతం చేసిన సంస్థ, దానికి సంబంధించిన ప్యాచ్‌లను రూపొందించడంలో సహకరించింది.కృత్రిమ మేధ సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో, అవి తమను నియంత్రించే వ్యవస్థలలోని సాఫ్ట్‌వేర్ లోపాలను గుర్తించి, వాటిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందనే ఆందోళనలు ప్రపంచవ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో ఓపెన్‌ఏఐ చేపట్టిన పటిష్ఠ భద్రతా చర్యలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తొలిసారి 30 డిగ్రీలు దాటిన పసిఫిక్ మహాసముద్ర ఉష్ణోగ్రతలు..!

మొదటిపేజీ తరువాయి

అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం.. పసిఫిక్ మహాసముద్రంలో పగటి ఉష్ణోగ్రతలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ఉష్ణమండల ప్రాంతాల్లో సముద్ర ఉపరితల జలాలు సాధారణం కంటే ఎక్కువగా వేడెక్కే సహజ వాతావరణ పరిణామం. దీనివల్ల సముద్రంపై వీచే గాలులు, మేఘాల కదలికలు, వర్షపాత నమూనాల్లో మార్పులు వస్తాయి.ఈ ప్రభావం పసిఫిక్ ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచంలోని పలు దేశాల వాతావరణంపైనా పడుతుంది. కొన్ని ప్రాంతాల్లో కరువు, అధిక ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉండగా మరికొన్ని చోట్ల భారీ వర్షాలు, వరదల ముప్పు పెరుగుతుంది. ప్రపంచ వాతావరణ సంస్థ అంచనాల ప్రకారం.. 2026 అక్టోబర్-డిసెంబర్ మధ్య ఎల్‌నినో మరింత బలపడే అవకాశం ఉంది. డిసెంబర్ నాటికి ఇది గరిష్ఠస్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు.ఎల్‌నినో తీవ్రతను అంచనా వేయడానికి శాస్త్రవేత్తలు ఉపయోగించే నినో 3.4 సూచీలో సముద్ర ఉష్ణోగ్రతలు సాధారణస్థాయి కంటే.. జూన్‌లో 1.6 డిగ్రీలు, ఆగస్టులో 2.5 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. అక్టోబర్-డిసెంబర్ కాలానికి ఈ వ్యత్యాసం 3.7 డిగ్రీలకు చేరవచ్చని డబ్ల్యూఎంఓ అంచనా వేసింది. ఇది గతంలో నమోదైన గరిష్ఠస్థాయి కంటే ఎక్కువ. భారత్‌పైనా ఈ పరిణామాల ప్రభావం ఉండొచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.2026లో నైరుతి రుతుపవనాల సీజన్ సాధారణం కంటే 13 శాతం తక్కువ వర్షపాతంతో ముగిసింది. అక్టోబర్-డిసెంబర్ మధ్య దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే దక్షిణ ద్వీపకల్ప ప్రాంతంలో మొత్తం మీద సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని తెలిపింది. అయితే ప్రాంతాలవారీగా పరిస్థితులు మారవచ్చని, ఎల్‌నినో ఒక్కటే భారత వాతావరణాన్ని నిర్ణయించదని నిపుణులు స్పష్టంచేస్తున్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నిబంధనల అమలుపై నిశిత పరిశీలన

నిజామాబాద్, అక్టోబర్ 24 :

జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో శనివారం అసిస్టెంట్ సైంటిస్టు (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) పోస్టుల భర్తీ కోసం సీ.బీ.టీ విధానంలో ఎగ్జామ్ నిర్వహించగా,పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ. కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అన్నది గమనించారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణలో ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షా కేంద్రంలోని ఆయా గదుల వద్ద చేసిన ఏర్పాట్లను, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. ప్రధాన ప్రవేశ మార్గం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. పరీక్షా కేంద్రంలోని ఆయా గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు.ఈ నెల 26న జరుగనున్న పరీక్షలను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీ.ఐ.ఈ.ఓ రవికుమార్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌కు నీటి గండం.. పొదుపుగా వాడాలంటూ లౌడ్‌స్పీకర్లతో ప్రచారం

మొదటిపేజీ తరువాయి

మణికొండలోని పంచవటి సాయి లక్ష్మి కాలనీలో ఒక వ్యక్తి సైకిల్‌పై లౌడ్‌స్పీకర్‌తో అవగాహన కల్పిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కార్లు, సెల్లార్లు, రోడ్లు, టెర్రస్‌లు శుభ్రం చేసేందుకు కుళాయి లేదా బోర్ నీటిని వృథా చేయవద్దని ఆయన నినదిస్తున్న తీరు, నగరంలో నెలకొన్న నీటి ఎద్దడి తీవ్రతను కళ్లకు కడుతోంది.రాష్ట్రంలో నెలకొన్న ఈ క్లిష్ట పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా అంగీకరించింది. ఈ ఏడాది సాధారణం కంటే 27 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, ఫలితంగా రాష్ట్రంలోని 621 మండలాలకు గాను 324 మండలాల్లో భూగర్భ జలాలు అట్టడుగుకు పడిపోయాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. కొన్ని రిజర్వాయర్లలో నీటి నిల్వలు 20 శాతం కంటే తక్కువకు చేరుకున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తెలిపారు. ప్రస్తుత తరుణంలో సాగునీటి కంటే ప్రజలు, పశువులు, ఇతర జీవరాశుల తాగునీటి అవసరాలకే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలోని జలాశయాల్లో 30 నుంచి 40 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని, 2027 జూలై వరకు తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటమే తమ ప్రథమ కర్తవ్యమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు, నీటి పొదుపు ఆవశ్యకతపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. నీటి సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక టోల్-ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

హిమ్మత్‌నగర్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో జల సంరక్షణ పనులు ప్రారంభం

చొప్పదండి ని.వ గంగాధర మండలం అక్టోబర్ 24,ప్రజా విక్షణం

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం హిమ్మత్‌నగర్ గ్రామంలో విబి జి గ్రామ్ జి పథకంలో భాగంగా నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా డ్రైనేజీ, సోక్‌పిట్‌లు, కమ్యూనిటీ సోక్‌పిట్‌లు, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణ పనులు సర్పంచ్ బీర్ల ఆనందం ఇద్వర్యంలో శనివారం చేపట్టారు.ఈ పనుల ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలమట్టాలను పెంచడంతో పాటు గ్రామంలో నీటి వనరులను సంరక్షించేందుకు అవకాశం కలుగుతుంది. గ్రామ పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచడంలో కూడా ఈ పనులు దోహదపడతాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీర్ల ఆనందం ఏపీఎం సత్య ప్రకాష్, కార్యదర్శి మమత టీ ఏ సునీల్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, పాల్గొనారు.







ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
25 ఆదివారం అక్టోబర్ 2026
3
www.prajaveekshanam.in

పెరుగుతున్న ధరలు.. భారమవుతున్న జీవితాలు..

దేవరకద్ర,అక్టోబర్ 23, ప్రజా విక్షణం

నెలాఖరున జీతం పడిందన్న మెసేజ్ చూసి ఆనందించే రోజులు పోయాయి. ఇప్పుడు ఆ మెసేజ్ వచ్చిన గంటలోపే పాల బిల్లు, గ్యాస్, అద్దె, పిల్లల ఫీజులు లెక్కేసుకుని నిట్టూర్చడమే మిగిలింది. జీతం అలాగే ఉంది. కానీ దాని కొనుగోలుశక్తి ప్రతి నెలా తగ్గిపోతోంది. ఆర్థికవేత్తలు దీన్ని "కొనుగోలు శక్తి క్షీణత" అంటారు. సామాన్య ప్రజానీకం, మధ్యతరగతి భాషలో పరిస్థితి ఏమీ కొనేటట్టు లేదు, ఏమీ తినేటట్టు లేదు. ఇది ఎవరో ఊహించి చెబుతున్న మాట కాదు. కేంద్ర ఆర్థిక శాఖ ఆర్థిక వ్యవహారాల విభాగం తాజా నెలవారీ సమీక్షలో, వాతావరణం, భౌగోళిక రాజకీయాలు, యుద్ధ వాతావరణం, ద్రవ్య విధానం అనే ఒత్తిళ్లు కలిసి ధరల ముప్పును పెంచుతు న్నాయని అంగీకరించింది. ముంచుకొస్తున్న పర్యావరణ మార్పులతో బలమైన ఎల్‌నినో రబీ పంటను దెబ్బతీయవచ్చు. నిరంతరం మారుతున్న అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులతో ముడిచమురు ధరల పెరుగుదల,అమెరికా ఫెడరల్ బ్యాంకు సెప్టెంబరులో చేసిన వడ్డీ పెంపు, దిగుమతి చేసుకొనే వస్తువుల ద్రవ్యోల్బణాన్ని ఇంకా పెంచవచ్చు. పండుగ డిమాండ్, పెరిగిన ముడిసరుకు ఖర్చులు ఆ మంటకు మరింత ఆజ్యం పోస్తాయి. రష్యా చమురు కొనే దేశాలపై వంద శాతం వరకు సుంకాలు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి ఇచ్చే కొత్త చట్టం కూడా అనిశ్చితిని పెంచింది. గణాంకాలూ అదే చెబుతున్నాయి. ఆగస్టులో రిటైల్ ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. రిజర్వ్ బ్యాంక్ లక్ష్యమైన 4 శాతాన్ని ఇది వరుసగా మూడో నెల దాటింది. టోకు ధరల ద్రవ్యోల్బణం 9.92 శాతానికి ఎగబాకింది. టోకు ధరలు పెరిగితే ఆ భారం త్వరలోనే ధరల పెరుగుదలకు మూలకారణమౌతుంది. సామాన్యుల రోజువారీ జీవితాల మీద ప్రభావం పడుతుంది.అద్దూ అదుపు లేని ధరలు..పెరిగే ధరలూ, పన్నుల భారం ప్రజలు భరించాలి. రష్యా చౌకగా సప్లై చేసిన ముడిచమురు లాభాల పంట ముఖేష్ అంబానీకా? ఇదెక్కడి న్యాయం. రష్యా ఇచ్చిన రాయితీల వలన ప్రజలు కొన్న పెట్రోల్ డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. గత సంవత్సర కాలంలో లీటర్ పెట్రోలు, డీజిల్ ధరలు దాదాపు ఎనిమిదిన్నర, వంట గ్యాస్ సిలెండర్ రూ.89, లీటర్ పాలు రూ.2 పెరిగాయి. బియ్యం ధర రోజుకొక తీరుగా పెరుగుతోంది. గత నెలరోజుల కాలంలోనే కిలోకి పది రూపాయల దాకా పెరిగింది. కిలో కంది పప్పు, మినప పప్పు, పెసర పప్పు, శనగ పప్పు ధరలు రూ.10 నుంచి రూ.16 వరకు పెరిగాయి. వంట నూనెలు, కూరగాయల ధరలు అంతులేకుండా పెరుగుతున్నాయి. కుటుంబ, నెల జీతాలను బట్టి జనాభాలో అత్యధిక శాతం గా ఉన్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలను ఈ శరాఘాతం కోలుకోలేని దెబ్బతీస్తున్నది. పేద, మధ్యతరగతి బడ్జెట్‌లో సింహభాగం తిండి, వంట నూనెలు, కూరగాయలు, రవాణా, మందులకే పోతుంది, ఇవే ఎక్కువగా పెరిగేవి. ధనికుడికి ధరల పెరుగుదల ఒక వార్త. పేదవాడి జీవితం పై అది ఎంతో ప్రభావం చూపిస్తుంది. అసంఘటిత రంగంలో, కాంట్రాక్టు ఉద్యోగాల్లో, చిన్న ప్రైవేటు సంస్థల్లో జీతాల పెంపు దాదాపు మర్చిపోయిన మాట. పెరిగిన ధరల ముందు స్థిర వేతనం అంటే వేతన కోతే.ధరలు పెరుగుతున్నాయి, ఆదాయాలెక్కడ?ఉపాధి విషయంలో ప్రభుత్వ నివేదికే ఒక చేదు నిజం చెప్పింది. అమెరికాతో వాణిజ్య అనిశ్చితి, సుంకాల ఒత్తిడి, చమురు ధరల అస్థిరత, ప్రపంచ కృత్రిమ మేధ (ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్) పోటీలో భారత్‌కు పెట్టుబడులను ఆకర్షించడం కష్టమవుతోందని అంగీకరించింది. పెట్టుబడి లేకపోతే కొత్త ఉద్యోగాలు ఎక్కడినుంచి వస్తాయి? సరఫరా షాక్‌ల వల్ల వచ్చే ద్రవ్యోల్బణం, వృద్ధిని కూడా అడ్డుకుంటుందని నివేదిక చెప్పింది. అంటే ధరలు పెరుగుతూ, ఉద్యోగాలు జీవనోపాధి తగ్గే ప్రమాదం ముంచుకొస్తోంది. ఇక్కడే అసలు అన్యాయం కూడా జరుగుతుంది. ధరలు పెరిగినప్పుడు కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారుడిపైకి నెట్టి లాభాలు కాపాడుకుంటాయి. కార్మికుడికి ఆ రక్షణ లేదు. ఫలితంగా సంపద పైకి, భారం కిందికి ప్రవహిస్తోంది. ఆదాయ అసమానతలు పెరగడానికి ద్రవ్యోల్బణం ఒక నిశ్శబ్ద యంత్రంలా పనిచేస్తోంది. ఈ సవాళ్లు సమీప భవిష్యత్తులో పరిష్కారమవుతాయని నివేదిక ఆశాభావం వ్యక్తం చేసింది. ఆశావాదం ఇంటి బడ్జెట్‌ను బ్యాలెన్స్ చేయదు కదా. ఆర్థిక వ్యవస్థలో సరఫరా (సప్లై) వైపు చర్యలతో ధరల ముప్పును అదుపు చేయవచ్చని ప్రభుత్వమే చెప్పింది. అయితే ఆ మాటలు కార్యరూపం దాల్చలేదు. ధరలు పెరిగినా సంపాదన, వేతనాలు, ఉద్యోగాలు కూడా పెరిగితే ఇబ్బంది ఉండదు. అసలు సమస్య అక్కడే ఉంది. ప్రభుత్వ ఉపాధి సర్వే (పిఎల్ఎఫ్ఎస్) ప్రకారం ఏప్రిల్- జూన్ మధ్య దేశంలో నిరుద్యోగం 5.4 శాతం ఉంది. 15-29 ఏండ్ల యువతలో ఇది 15.9 శాతం. ఈ సర్వే మొదలైనప్పటి నుంచి ఇదే అత్యధికం. యువతులలో 19.6 శాతం. పట్టణ యువత లో నిరుద్యోగులు 6.8 శాతం.రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేటు పెంచితే ఉల్లి, పెట్రోల్ ధరలు తగ్గుతాయా?రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కూడా ఈ ప్రమాదాన్ని గుర్తించింది. అక్టోబరు 7న రెపో రేటును 5.25 నుంచి 5.50 శాతానికి పెంచింది. రెపో రేటు అంటే ఆర్‌బీఐ బ్యాంకులకు ఇచ్చే అప్పుపై వడ్డీ. అది పెరిగితే బ్యాంకులు ఇచ్చే రుణాల వడ్డీలూ పెరుగుతాయి. ఇకపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం లేదని, పెంచడమో లేదా యథాతథంగా ఉంచడమో మాత్రమే జరుగు తుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. నిత్యావసర వస్తువుల ధరలు అన్ని పెరుగుతూనే ఉన్నాయని, ముఖ్యంగా చక్కెర, ఉల్లి ధరలలో ప్రత్యేక పెరుగుదల ఉందని ఒప్పుకుంది. ఈ ఆర్థిక సంవత్సరం సగటు ధరల పెరుగుదల 5.2 శాతం ఉంటుం దని, అక్టోబరు-డిసెంబరులో 6 శాతానికి చేరవచ్చని అంచనా వేసింది. అదే సమయంలో జూన్ త్రైమాసికంలో దేశ వృద్ధి 7.8 శాతం ఉండొచ్చని అంచనా వేసింది. ఆర్థిక వ్యవస్థ పరుగెడుతోంది, ధరలూ అంతకంటే వేగంతో పెరుగుతున్నాయి. వడ్డీ రేటు పెంచితే జనం ఖర్చు చేసే సామర్థ్యం తగ్గి ధరలు కొంత చల్లారవచ్చు. కానీ ఉల్లి కొరతకు కారణం వానలు లోపించడం, పంట దిగుబడి తగ్గటం. పెట్రోల్ ధరకు కారణం ముడిచమురు ధరలలో పెరుగుదల. ఇలా సరుకుల కొరత వల్ల వచ్చే ధరల పెరుగుదలను వడ్డీ రేటు మార్పుతో నియంత్రించలేమనేది జగమెరిగిన సత్యం. అంటే ఉల్లి, పెట్రోల్ ధరలను నేరుగా దించే మందు వడ్డీ రేటులో లేదు. పైగా రెపో రేటుతో ముడిపడిన ఇంటి, వాహన, ఇతర రుణాల ఈఎంఐలు పెరిగి, ధరల భారంపై వడ్డీ భారం కూడా పడుతుంది.ధరలకు కళ్లెం వేయాల్సింది ప్రభుత్వం కాదా?ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై కేంద్ర, రాష్ట్ర పన్నుల భారం తగ్గిస్తే రవాణా ఖర్చు తగ్గి నిత్యావసరాల ధరలు అదుపులోకి వస్తాయి. బఫర్ నిల్వలను పెంచుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం, గోధుమలు, పప్పులు, నూనెలను చౌకగా సరఫరా చేయాలి. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై, గుత్తాధిపత్యాలు, కార్టెల్ ధరలపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతుల నుంచి నేరుగా పంటలను గిట్టుబాటు ధరకు సేకరించి ప్రజలకు సరఫరా చేయడంతో పాటు ఎల్‌నినో ముప్పు దృష్ట్యా పంట బీమా, మద్దతు ధర కల్పించాలి. కార్మికుల కనీస వేతనాలను ధరల సూచీకి అనుసంధానించాలి, కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకూ విస్తరించి నిధులు, పనిదినాలు పెంచాలి. వస్త్ర, ఆహార శుద్ధి, నిర్మాణం, ఆరోగ్యం, విద్య వంటి ఎక్కువ ఉపాధి కల్పించే రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెంచి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. చౌకగా రుణాలు అందించడంతో పాటు వడ్డీ రేట్ల పెంపు వల్ల గృహ, వాహన రుణాల భారం సామాన్యుడిపై పడకుండా సరఫరా పెంపుదలకు ప్రాధాన్యం ఇవ్వాలి. సంపన్నులపై వారసత్వ, సంస్థ పన్నులు విధించడమే కాకుండా జీఎస్టీ, బ్యాంకుల డివిడెండ్లు, ఆర్‌బీఐ బదిలీ చేసిన నిధులను ధరల తగ్గింపునకు ఉపయోగించాలి, లేకపోతే ఆర్థిక అంతరాలు పెరిగి అభివృద్ధి తిరోగమించే ప్రమాదం ఉంది.

వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే..

దేవరకద్ర అక్టోబర్ 24 ప్రజా విక్షణం


దేవరకద్ర మున్సిపల్ పరిధిలోని స్టేషన్ రోడ్ పరిధిలో వెంకటేష్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, శుక్రవారం రాత్రి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.





రోడ్డు డ్రైనేజ్ నిర్మించట కొరకు సర్వే

దేవరకద్ర అక్టోబర్ 24 ప్రజా విక్షణం



మున్సిపాలిటీ పరిధిలోని హలో వార్డు అయినా బలుసుపల్లి గ్రామంలో శనివారము అవసరమైన చోట రోడ్డు పనులు మరియు డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేయడం కొరకై అధికారులు సర్వే చేశారు. సర్వే పూర్తి అయిన తర్వాత పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆ వాడు కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి, తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు పాల్గొన్నారు.

పనిచేసిన అభివృద్ధే మా అజెండా.. ప్రజల ఆశీర్వాదమే మా బలం





-నందిగామలో కూటమి ఎన్నికల ప్రచారం జోరు..
-సైకిల్ గుర్తుపై ఓటేయాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు

నందిగామ: అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ జోరందుకుంటోంది. కూటమి అభ్యర్థులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో నందిగామ పట్టణంలోని 2, 3, 4, 5 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్, 2వ వార్డు అభ్యర్థి దారెల్లి బుజ్జి, 3వ వార్డు అభ్యర్థి దారెల్లి ఇంద్రజ, 4వ వార్డు అభ్యర్థి చావా సురేష్, 5వ వార్డు అభ్యర్థి దేవరకొండ ఎస్తేరు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.పనిచేసి మీ ముందుకు వచ్చాం.. ఓటు అడుగుతున్నాంఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, నందిగామ పట్టణ అభివృద్ధికి మరింత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో నందిగామ పట్టణ రూపురేఖలు పూర్తిగా మారేలా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడం కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా, పనిచేసిన అభివృద్ధిని చూపిస్తూ ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్నామని తెలిపారు.చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లను గెలిపించండి.. అభివృద్ధికి అండగా నిలవండి.నందిగామ పట్టణ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్‌తో పాటు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని తంగిరాల సౌమ్య కోరారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.నందిగామ అభివృద్ధికి ప్రజల మద్దతే ప్రధాన బలమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.మొత్తంగా, నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధిని ప్రధాన అజెండాగా చేసుకుని కూటమి ప్రచారాన్ని ఉధృతం చేస్తుండగా, చైర్మన్ అభ్యర్థి మరియు కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్తున్నారు.

మండపేట పట్టణ ప్రజలు నవతరం పార్టీ అభ్యర్థి నందికొల్ల రాజుని చైర్మన్ గా గెలిపించండి

నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం.

మండపేట : అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)

గత ప్రభుత్వంలోనూ ఇప్పటి ప్రభుత్వంలోనూ,ఎక్కడ సమస్యలు అక్కడే ఉండిపోవడం బాధాకరమని, అందుకే నవతరం పార్టీ నుండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నవతరం పార్టీ నుండి సీనియర్ నాయకుడు నంది కోళ్ల రాజుని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఈ ఎన్నికలలో నిలబట్టడం జరిగిందని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. మండపేటలో పారిశుద్ధ్య సమస్య, నిరుద్యోగ సమస్య,ట్రాఫిక్ సమస్య, అనేక సమస్యలు అలాగే పరిష్కారం కాకుండా ఉండటం ఎంతో బాధ కలిగించిందని ఈ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి అనే ఉద్దేశంతోటే గతంలో 2024 ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కి నవతరం పార్టీ నుండి మద్దతు ప్రకటించామని అయినప్పటికీ సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఈ ఎన్నికల్లో నందికోళ్ల రాజుని అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని,సమస్యలు పరిష్కారం కావాలి అంటే నవతరం పార్టీ అభ్యర్థికి మండపేట పట్టణ ప్రజలు ఓట్లు వేసి మున్సిపల్ చైర్మన్ గా గెలిపించాలని రావు సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మండపేట పట్టణంలో రావు సుబ్రహ్మణ్యం విస్తృతంగా పర్యటించారు.మున్సిపల్ చైర్మన్ నవతరం పార్టీ అభ్యర్థి నందికోళ్ల రాజు మాట్లాడుతూ దివ్యాంగుడి నైనా కూడా మూడు చక్రాల సైకిల్ మీద మండపేట నియోజకవర్గంలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్న వ్యక్తిగా తనకు పూర్తిస్థాయి అవగాహన ఉందన్నారు. నవతరం పార్టీ ఎన్నికల గుర్తు అయినా కొబ్బరికాయ గుర్తు మీద ఓట్లు వేసి పట్టణ ఓటర్లు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనని గెలిపిస్తే మండపేట ప్రజల యొక్క సమస్యల్ని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. మండపేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించేందుకు వచ్చినటువంటి నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. కార్యక్రమంలో నవతరం పార్టీ నేతలు పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

సర్ పై ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి..

జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

దేవరకద్ర అక్టోబర్ 23 ప్రజా వీక్షణం

గ్రామంలోని ప్రతి ఒక్కరు ఓటర్ లిస్టులో తమ ఫోటో ఇతర వివరాలు సరిచూసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆయన అన్నారు. శనివారము తహసిల్దార్ కార్యాలయంలో సర్ దానిపై ముసాయిదా ఓటరు జాబితా, ఓటర్ల వివరాల సవరణ, కొత్తగా అర్హులైన ఓటర్ల నమోదు, అభ్యంతరాలు, క్లెయిమ్‌లకు సంబంధించిన అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరూ తమ పేరు, వయస్సు, చిరునామా, ఫోటో తదితర వివరాలను పరిశీలించుకోవాలనిఆయన సూచించారు. వివరాల్లో ఏవైనా తప్పులు, పొరపాట్లు ఉంటే సంబంధిత ఆధారాలతో సవరణ చేసుకోవాలని తెలిపారు. అలాగే 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత ఓటరుగా నమోదు చేసుకోవాలనిఆయన కోరారు.అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు నమోదు కాకుండా మిగిలిపోయిన వారు, అలాగే జాబితాలో వివరాల సవరణ అవసరమైన వారు నిర్దేశిత ఫారాలు, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని ఆయన సూచించారు. గత రికార్డులతో ఓటర్ల వివరాల మ్యాపింగ్‌లో తేడాలు ఉన్నవారు, ధ్రువీకరణ అవసరమైన వారు సంబంధిత ఆధారాలను అందించాలనిఆయన తెలిపారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయనకోరారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హర్షద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, పాల్గొన్నారు.



గండిగూడెం గ్రామాభివృద్ధే ధ్యేయంగా..

స్థానిక ఎన్నికల్లో నేతలను నిలదీయాలని నిర్ణయం!

- గత 30 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గండిగూడెం, శివారు గ్రామాలు
- ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులకు గ్రామస్థుల సూటి ప్రశ్నలు
-‘ మేము సైతం’ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఫ్లెక్సీ ఆవిష్కరణ



టీ. నరసాపురం,అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం):

గండిగూడెం గ్రామాభివృద్ధే లక్ష్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ఓ పకడ్బందీ అవకాశంగా మలచుకోవాలని, గ్రామ సమస్యలపై నాయకులను నిలదీసేలా ప్రజలందరూ చైతన్యం ప్రదర్శించాలని ఆ గ్రామ పెద్ద కొరివి శేషారావు పిలుపునిచ్చారు.శనివారం ఉదయం గ్రామస్థులతో కలిసి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏలూరు జిల్లాలోని టి. నర్సాపురం మండల పరిధిలోని గండిగూడెం మరియు దాని శివారు గ్రామాలైన కొరివి రామన్నపాలెం, పాకనాటిగూడెం, మానికల గూడెం ప్రాంతాలు గత మూడు దశాబ్దాలుగా తీవ్ర వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా నిరాశే మిగిలిందని, తీవ్ర అసంతృప్తికి గురయ్యామని తెలిపారు.ఈ నేపథ్యంలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే ప్రతి నాయకుడిని, అభ్యర్థిని నిలదీయాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటూనే, ఓటింగ్ శాతాన్ని పెంచుతూ, శాంతియుత పద్ధతిలో స్థానిక సమస్యలను ఎత్తిచూపేలా అందరూ చైతన్యం ప్రదర్శించాలని కోరారు. ఈ మేరకు ‘మేము సైతం’ మిత్ర బృందం సహకారంతో ప్రత్యేకంగా ఓ ఫ్లెక్సీని ఆవిష్కరించారు.రాజకీయ పార్టీల నాయకులారా.. ఒక్క నిమిషం! స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు, రాజకీయ పార్టీల నాయకులకు గండిగూడెం ప్రజల నుంచి వస్తున్న సూటి ప్రశ్నలు ఇవే: రోడ్ల నిర్మాణం ఏమైంది? గండిగూడెం ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం రూ. 2 కోట్ల నిధులకు సంబంధించి సాంకేతిక అంచనాలు పూర్తి చేసి అధికారులకు అందజేసినప్పటికీ, నేటికీ నిధులు ఎందుకు మంజూరు కాలేదు? మా రోడ్లు ఎందుకు అభివృద్ధికి నోచుకోవడం లేదు?అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థ : గ్రామంలో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ ఊరంతా దుర్వాసన వెదజల్లుతోంది. విపరీతంగా పెరిగిన దోమలతో ప్రజలు అల్లాడుతున్నా సమస్య ఎందుకు పరిష్కారం కావడం లేదు? పేదల పక్కా ఇళ్ల మాటేమిటి? నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు చేయించడంలో నాయకులు ఎందుకు చొరవ చూపడం లేదు? ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదు? అసంపూర్తి అంగన్వాడీ భవనం : మధ్యలోనే నిలిచిపోయిన అంగన్వాడీ పాఠశాల నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయడం లేదు? రైతు రహదారి దుస్థితి : ఎంతో మంది రైతులు రాకపోకలు సాగించే ‘ఉడతల మెట్ట’ వ్యవసాయ రహదారిని ఎందుకు అభివృద్ధి చేయలేదు?“ఈ ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పిన తర్వాతే.. మాగ్రామంలో ఓట్లు అడగాలని మనవి చేస్తున్నాం.”ఓటర్లందరూ గమనించి చైతన్యం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త ఎస్.డి. నాసర్ పాషా సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో.. సామాజిక కార్యకర్తలు కొరివి నాగేశ్వరరావు, తలకొండ నాగబాబు, పొదిలి రామారావుతో పాటు భారీ సంఖ్యలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తెలుగుదేశంలో చేరిన వైసీపీ కార్యకర్తలు

బాపట్ల : అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలోని పెదగొల్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీలోకి వైఎస్సార్‌సీపీకి చెందిన 15 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. యారంవారిపాలెం, మార్పు చెన్నయ్యగారిపాలెం ప్రాంతాలకు చెందిన వారు టీడీపీలో చేరారు.ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పార్టీ కండువాలు కప్పి వారిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకుడు జంగా కృష్ణమూర్తి, బాపట్ల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చీరాల గోవర్ధన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పమిడి భాస్కరరావు, నక్కల వెంకటస్వామి, మండల అధ్యక్షుడు షేక్ బాజీ, మద్దాల ముసలయ్య, చీరాల శ్రీనివాసరెడ్డి,యారం ప్రసాదు, పేర్లి ధనంజయ్ , పమిడి రవీంద్ర స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాపట్ల మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా విడుదల!

బాపట్ల : అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల మేరకు బాపట్ల పురపాలక సంఘం పరిధిలో వార్డుల వారీగా అంతిమ ఫోటో ఓటర్ల జాబితాను గ్రాశ్రీశీ జుశ్రీవషిశీతీుశ్రీ =శీశ్రీశ్రీ) శనివారం అధికారులు అధికారికంగా ప్రచురించారు.
ఈ సందర్భంగా పురపాలక సంఘం కమీషనర్ వివరాలు వెల్లడిస్తూ... పట్టణంలోని ఓటర్ల సౌకర్యార్థం సవరించిన ఫోటో ఓటర్ల జాబితాలను బాపట్ల మున్సిపల్ కార్యాలయంతో పాటు ఆయా వార్డు సచివాలయాల నోటీస్ బోర్డులపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.పట్టణ పౌరులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్లు ఆయా సచివాలయాలకు వెళ్లి తమ పేర్లు, వివరాలను పరిశీలించుకోవాలని కమీషనర్ కోరారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా పరిశీలనల కోసం సంబంధిత వార్డు అధికారులను సంప్రదించవచ్చని సూచించారు.



35 నుంచి 48కు పెరిగిన వార్డులు

-తాడేపల్లిగూడెం పట్టణంలో 1,00,728 మంది ఓటర్లు

-స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం.ఏసుబాబు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 24 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో వార్డుల పునర్విభజన ప్రక్రియలో భాగంగా గతంలో ఉన్న 35 వార్డులను 48 వార్డులుగా విభజించారు. నూతన వార్డులకు సంబంధించి ఓటరు జాబితాను సిద్ధం చేశారు. మొత్తం 48 వార్డుల్లో 1,00,728 మంది ఓటర్లను గుర్తించినట్లు స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం. ఏసుబాబు శనివారం తెలిపారు. పురపాలక సంఘ అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ వర్గాలతోపాటు స్త్రీ, పురుషుల వారీగా ఓటర్ల వివరాలను వర్గీకరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన జాబితాను రూపొందించాలని సూచించారు. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు రెండు రోజుల గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమీక్షలో అసిస్టెంట్ కమిషనర్ డి. భవానీ బాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సీతారాం, మున్సిపల్ మేనేజర్ పి. ప్రసాదరావు, టౌన్ ప్లానింగ్ అధికారి వి. జగదీశ్వరరావుతోపాటు మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



తెలగాని రామకృష్ణ కుటుంబానికి బాబ్జి పరామర్శ

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 24 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు తెలగాని రామకృష్ణ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) శనివారంరామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, కొల్లి రమావతి, ఎస్‌కే మీరా, గంధం గిరి, అహ్మద్ భాష తదితరులు పాల్గొన్నారు.



నందిగామ నియోజకవర్గ ZPTC & MPTC ఎన్నికలు 2026.తాజా సమాచారం

నందిగామ అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)



ఎం.పిటి.సి నామినేషన్ల పరిశీలన పూర్తయిన కూడా ఇంకా నందిగామ నియోజకవర్గంలో బీజేపీ సీట్ల పంపకాలపై ఆందోళనలు
ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, ఎన్డీయే (చీణూా) కూటమి భాగస్వామ్య పక్షాలైన బీజేపీ, టీడీపీ మరియు జనసేన పార్టీల మధ్య సీట్ల పంపకాలపై చర్చలు జరుగుతున్నాయి.పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి సీట్ల పంపకాలు ఖరారై, పలు మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ కూడా పూర్తయింది. అయితే, గ్రూజ మరియు వీూజ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న సీట్ల పంపకాలపై స్థానిక స్థాయిలోని బీజేపీ నాయకులు మరియు ఆశావహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వీూజ సీట్ల పంపకాల సమస్యఅందిన సమాచారం ప్రకారం, ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని నాలుగు గ్రామీణ నియోజకవర్గాల పరిధిలో చర్చకు వచ్చిన మొత్తం 254 వీూజ స్థానాల్లో, 231 స్థానాలు టీడీపీకి, 23 స్థానాలు జనసేనకు కేటాయించినట్లు తెలుస్తోంది. నందిగామ నియోజకవర్గంలో బీజేపీ ఆశావహులు
కింద పేర్కొన్న బీజేపీ నాయకులు తమ సంబంధిత గ్రామాల్లో నామినేషన్లు దాఖలు చేశారు: గొటిక శివ కృష్ణారెడ్డి– కాంద్రపాడు, పోసాని గురునాథం. ముప్పాళ్ల, కాలవ మహేష్ బాబు –– కంచికచర్ల4 కుతమకు సీట్లు కేటాయించాలన్న అభ్యర్థనను సంబంధిత టీడీపీ నాయకులు అంగీకరించలేదని పేర్కొంటున్నారు.
తదుపరి కార్యాచరణసీట్ల పంపకాల సమస్య పరిష్కారం కాకపోవడంతో, ఎన్డీయే కూటమిలో చర్చలు జరుగుతున్నప్పటికీ, ఈ ముగ్గురు బీజేపీ అభ్యర్థులు పార్టీకి చెందిన ‘బి-ఫారమ్’ (దీ-ఖీశీతీఎ) సమర్పించి, బీజేపీ గుర్తుపైనే ఎన్నికల బరిలో నిలవాలని నిర్ణయించుకున్నారు.ఈ పరిణామం, కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సరైన సమన్వయం మరియు స్పష్టత అవసరమని, తద్వారా స్థానిక బీజేపీ నాయకులు మరియు కార్యకర్తల ఆందోళనలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని సూచిస్తోంది.

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

25 ఆదివారం అక్టోబర్ 2026

5

www.prajaveekshanam.in

జంగారెడ్డిగూడెంలో తారాస్థాయికి చేరిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం!



-ఇంటింటికీ కూటమి అభ్యర్థులు..
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
భారీ ఎత్తున ఎన్నికల ప్రచారం
-సైకిల్, గాజు గ్లాస్ గుర్తులకు ఓటేసి
భారీ మెజార్టీతో గెలిపించాలని
కూటమి చైర్మన్ అభ్యర్థి రొంగల
అనూష విజ్ఞప్తి

జంగారెడ్డిగూడెం అక్టోబర్ 24(ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లాలోని ప్రముఖ పట్టణమైన జంగారెడ్డిగూడెంలో మున్సిపల్ ఎన్నికల రాజకీయం మరింత వేగంగా ముందుకు వెళ్తున్న తరుణంలో పట్టణ ప్రజల అభ్యున్నతి, మౌలిక వసతుల కల్పన మరియు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి నాయకులు శనివారం ఉదయం మరియు సాయంత్రం వేళల్లో ఉమ్మడిగా విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లో కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రొంగల అనూషతో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి గడపకూ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని కూటమికి మద్దతుగా నిలవాలని అభ్యర్థించారు.శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కూటమి అభ్యర్థులు తమతమ వార్డుల్లో పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ముఖ్యంగా 20వ వార్డు టీడీపీ అభ్యర్థి కంప వినయ్, 21వ వార్డు జనసేన అభ్యర్థి గురుజు వెంకట ఉమామహేశ్వరి, 23వ వార్డు టీడీపీ అభ్యర్థి కర్పూరం లక్ష్మీ మానస, మరియు 27వ వార్డు టీడీపీ అభ్యర్థి మంతరపూడి లీలా సరోజ ఆధ్వర్యంలో స్థానిక ఓటర్లను కలుసుకుంటూ భారీ ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ప్రజలు, మహిళల సమస్యలను అభ్యర్థులు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రచారంలో కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రొంగల అనూష ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. పట్టణాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి సిద్ధంగా ఉందని, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకే తాము నేరుగా ఇంటింటికీ వస్తున్నామని తెలిపారు."ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రథమ ప్రాధాన్యం. రాబోయే కూటమి ప్రభుత్వ సహకారంతో జంగారెడ్డిగూడెం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. మున్సిపల్ ఎన్నికల్లో నన్ను చైర్మన్‌గా, అలాగే మీ వార్డుల కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి."అంటూ రొంగల అనూష, కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కోరారు.ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలు, మహిళలు, యువకులు కూటమి అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు. పలు ప్రాంతాల్లో ప్రజలు అభ్యర్థులకు మంగళహారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. తెలుగుదేశం పార్టీ 'సైకిల్' గుర్తు మరియు జనసేన పార్టీ 'గాజు గ్లాస్' గుర్తుపై ఓటు వేసి, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల (టీడీపీ, జనసేన, బీజేపీ) నాయకులు, స్థానిక ప్రముఖులు, వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలతో హోరెత్తించారు. పట్టణ వ్యాప్తంగా ఈ ప్రచారం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

టీ నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ ఎన్. సుమతీదేవి ఆకస్మిక తనిఖీ

- ప్రతీ జ్వరం కేసును ఐహెచ్ఐపీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు
- డెంగీ, మలేరియా నివారణకు ముమ్మర చర్యలు చేపట్టాలని అధికారులకు సూచన

టీ నర్సాపురం, అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్ సీ) డిప్యూటీ డీఎంహెచ్ఓ ఎన్. సుమతీదేవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వైద్య సేవల పనితీరును పరిశీలించడంతో పాటు, ల్యాబ్‌లో రికార్డులను, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజారోగ్య రక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని ఈ సందర్భంగా సిబ్బందిని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో భాగంగా వైద్యాధికారి జె. కల్పనరాణి మరియు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్.ఏ. ప్రసాద్‌లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి, పలు కీలక ఆదేశాలను జారీ చేశారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి జ్వరం కేసును తప్పనిసరిగా 'ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫాం' (ఐహెచ్ ఐ పి) పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ రిపోర్టింగ్‌లో ఎటువంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు.అలాగే జ్వరంతో ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ విధిగా రక్త పరీక్షలు (బ్లడ్ టెస్ట్) జరిగేలా వైద్యాధికారులు, ల్యాబ్ సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ జరిగిన వెంటనే తగిన వైద్యం అందించాలని సూచించారు.అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు డెంగీ, మలేరియా, బోధవ్యాధి (ఫైలేరియా) వంటి ప్రమాదకర వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. దోమల ద్వారా ప్రబలే ఈ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు.గ్రామాల్లో దోమల నివారణ కోసం ముమ్మరంగా యాంటీ లార్వల్ ఆపరేషన్లు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాలలో ఫాగింగ్ చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రధానంగా పరిసరాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక సర్వైలెన్స్ (నిఘా) ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ఈ ఆకస్మిక తనిఖీ మరియు సమీక్షా కార్యక్రమంలో పీహెచ్ఎన్ కోవడమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గ, ఎంపీహెచ్ఏ ఎన్. తాతారావు తదితర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టుల తనిఖీ

చుండూరుపల్లి చెక్‌పోస్టును తనిఖీ చేసిన బాపట్ల ఎమ్మార్వో ఎస్ కె సలీమా

ఎన్నికల నిబంధనల అమలుపై అధికారుల ప్రత్యేక దృష్టి

బాపట్ల : అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)

స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలు,అక్రమ రవాణా నియంత్రణ,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా బాపట్ల ఎమ్మార్వో ఎస్ కె సలీమా చుండూరుపల్లి చెక్‌పోస్టును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్‌పోస్ట వద్ద విధులు నిర్వహిస్తున్న ఎస్ఎస్‌టీ బృందం, వీడియోగ్రాఫర్‌తో పాటు పోలీసు సిబ్బంది విధుల నిర్వహణను ఆమె పరిశీలించారు. ఎన్నికల నిబంధనల అమలులో అప్రమత్తంగా వ్యవహరించాలని,తనిఖీలను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ఎస్ కె సలీమా స్పష్టం చేశారు.





అడవిరావులపాడు వైయస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వేల్పుల భూలక్ష్మి

నందిగామ, అక్టోబర్: 25 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ (వీఋజ) అభ్యర్థిగా వేల్పుల భూలక్ష్మి శుక్రవారం అత్యంత వైభవంగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి భారీ ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్న ఆమె, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, అడవిరావులపాడు గ్రామాభివృద్ధికి వేల్పుల భూలక్ష్మి గెలుపు అత్యంత కీలకమని, వైయస్సార్సీపీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ఆమెను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ జిల్లా తూడుకుర్తిలో కూచుకుళ్ల రామచంద్రారెడ్డి ఐ సెంటర్ 28వ వార్షికోత్సవం

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: (ప్రజా వీక్షణం) అక్టోబర్ 23

నాగర్ కర్నూల్ జిల్లా తుడుకుర్తి గ్రామంలో గ్రామీణ ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవలు అందించడం అభినందనీయం: ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మారుమూల ప్రాంతాలకు నేత్ర వైద్య సేవలు చేరువ చేయడంలో ఐ సెంటర్ కీలక పాత్ర ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో 28 ఏళ్లుగా నేత్ర వైద్య సేవలు ఐ సెంటర్ సేవలను మరింత విస్తరించాలని ఆకాంక్షించిన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి: కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ముందస్తు నేత్ర పరీక్షలతో కంటి వ్యాధులను తొలిదశలోనే గుర్తించవచ్చు నేత్ర వైద్య సేవలతో పాటు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ ప్రశంసలు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగికి నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేత వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది



జనగామ గ్రామంలో కృంగిన బోరు...!!

సంఘటన స్థలాన్ని పరిశీలించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి...!!

(ప్రజా వీక్షణం),గోదావరిఖని :

జనగామ గ్రామంలో బ్లాస్టింగ్‌ల కారణంగా ఇళ్లు కంపించడం, భవనాలు దెబ్బతినడం, ఇటుకలు కిందపడటం వంటి ఘటనలు జరుగుతున్నాయి...ఈరోజు గ్రామంలో మహిళా నీళ్ల కోసం బోరు కొడుతున్న సమయంలో బోరు 3 ఫీట్లు లోపలికి కుంగిపోవడం జరిగింది..ఈ విషయం తెలిసిన జనగామ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు...ఈ విషయం తెలియగానే బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి జనగామ గ్రామాన్ని సందర్శించారు...ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, బ్లాస్టింగ్‌ల వల్ల ఇళ్లకు జరుగుతున్న నష్టాన్ని, ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా బ్లాస్టింగ్‌ల సమయంలో ఇళ్లు కంపిస్తున్నాయని, గోడలు, పైకప్పులు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా బ్లాస్టింగ్‌లు జరుగుతున్నా అధికారులు ఇప్పటివరకు ఎందుకు శాశ్వత పరిష్కారం చూపలేదని ప్రశ్నించారు. సంఘటన జరిగిన వెంటనే అధికారులు గ్రామానికి రావడం కాకుండా, ముందుగానే ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు...సింగరేణి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల కోసం భూములు తీసుకునే సమయంలో గ్రామ ప్రజలకు అనేక హామీలు ఇచ్చారని, అయితే ప్రభావిత గ్రామాల అభివృద్ధి, ప్రజల భద్రత విషయంలో మాత్రం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. జనగామ గ్రామంలో డ్రైనేజీ, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కూడా సక్రమంగా లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బ్లాస్టింగ్‌ల ప్రభావంపై శాస్త్రీయంగా, నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపించాలని, బ్లాస్టింగ్‌ల వల్ల ఇళ్లు, భూములు, భవనాలపై ఏ మేరకు ప్రభావం పడుతోందో నిపుణులతో పరిశీలన చేయించి, ఆ నివేదికను గ్రామ ప్రజల ముందు బహిరంగంగా ఉంచాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే జనగామ గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, సురక్షితమైన ప్రాంతంలో పునరావాస కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల ప్రాణాలకు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని అధికారులను ప్రశ్నించిన కందుల సంధ్యారాణి, ప్రజల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, జనగామ గ్రామ ప్రజలకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు బ్లాస్టింగ్‌లపై శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున మరింత బలమైన పోరాటం చేపడతామని ఆమె హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో వారి వెంట జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, గుండబోయిన పృథ్వీరాజ్, ఇరుగురాల శివ కుమార్, సీమ సుధీర్ ,జనగామ శివరాం తదితరులు పాల్గొన్నారు...



GENERAL NEWS

25 ఆదివారం అక్టోబర్ 2026

6

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం దినపత్రిక

నందిగామ 14వ వార్డులో సీపీఎం అభ్యర్థి బాజీద్‌కు ప్రజాదరణ

నందిగామ, అక్టోబర్ 24: (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపాలిటీలోని 14వ వార్డు సీపీఎం అభ్యర్థి సయ్యద్ బాజీద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజల నుంచి ఆదరణ లభించింది.ఈ సందర్భంగా బాజీద్ మాట్లాడుతూ, ఎన్నికల్లో విజయం సాధిస్తే వార్డులోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలతో పాటు పెరిగిన ఇంటిపన్ను, నీటిపన్నుల అంశాలపై కౌన్సిల్‌లో ప్రశ్నించి ప్రజల తరఫున పోరాడతానని హామీ ఇచ్చారు.
ఈ ప్రచారంలో సీపీఎం నందిగామ పట్టణ కార్యదర్శి కే. గోపాల్, సయ్యద్ ఖాసిం, గోపి నాయక్, జంగా దామోదర్, షేక్ హసేన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




స్థానిక సంస్థల జడ్పీటీసీ,ఎంపిటిసి ఎన్నికల కు,పి ఓ,ఏ పి ఓ,ఓ పి ఓ ల ర్యాండమైజేషన్ పూర్తి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

బాపట్ల : అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)

జిల్లాలో నవంబర్ లో జరగనున్న జడ్పీటీసీ, యం పి టి సి ఎన్నికల నిర్వహణ,పోలింగ్ విధులు నిర్వర్తించే పి ఓ లు,ఏ పి ఓ లు, ఓ పి ఓ లు లకు సంబంధించి ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ విపేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని బోర్డు రూమ్ నందు జిల్లాకు కేటాయించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు ఏ ఏ యల్.పద్మావతి,ఐ. ఏ.ఎస్.,, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్, వి., ఆధ్వర్యంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.
నవంబర్ లో జిల్లా లో స్థానిక సంస్థల జడ్పీటీసీ, యం పి టి సి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మండలాల వారిగా పోలింగ్ కేంద్రాలకు పి ఓ లు, ఏ పి ఓ లు, ఓ పి ఓ ల కు సంబంధించి ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగింది.ఎన్నికల విధుల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికతకు ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందని. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డి ఆర్ ఓ.లవన్న, డి పి ఓ.నరేష్ కుమారి, డి ఈ ఓ.శ్రీనివాస్ సింగ్, సి పి ఓ.ఏ.ఎస్.రాజు,జిల్లా కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున్ రావు,మున్సిపల్ కమిషనర్ మామిళ్లపల్లి హాసిని, గ్రామ ,వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్ జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



209 నామినేషన్లు సక్రమం

27న ఉపసంహరణకు గడువు.. అదే రోజు అభ్యర్థుల తుది జాబితా ప్రకటన

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని 41 ఎంపీటీసీ స్థానాలకు దాఖలైన 209 నామినేషన్ పత్రాలను అధికారులు శనివారం పరిశీలించారు. తాడేపల్లిగూడెం మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు 122, పెంటపాడు మండలంలోని 19 స్థానాలకు 87 నామినేషన్లు దాఖలయ్యాయి. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలన్నీ సక్రమంగానే ఉన్నట్లు ఆయా మండలాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సూరిబాబు, ప్రభాకరరావు తెలిపారు. ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని వెల్లడించారు.



చింతలపూడి రైతులకు శుభవార్త..
వచ్చే నెలలోనే ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు ప్రారంభం!

-అడ్డంకులు తొలగాయి.. రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం: ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్

-ఏలూరు జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు, మెట్ట ప్రాంత రైతుల కష్టాలు తీరనున్నాయి

-కేంద్ర పర్యావరణ శాఖ గ్రీన్ సిగ్నల్.. సీఎం చంద్రబాబు, మంత్రుల ప్రత్యేక చొరవ

ఏలూరు, అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా వాసుల చిరకాల స్వప్నమైన 'చింతలపూడి ఎత్తిపోతల పథకం' నిర్మాణానికి సర్వసిద్ధమైంది. ప్రాజెక్టు మార్గంలో ఉన్న అన్ని రకాల అడ్డంకులు తొలగిపోయాయని, రాబోయే నవంబర్ (వచ్చే నెల)లోనే పనులు ఘనంగా ప్రారంభం కానున్నాయని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సగం పనులతో నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎంపీ తెలిపారు. ఇటీవలే కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ కూడా ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపినట్లు



ఆయన గుర్తుచేశారు. త్వరితగతిన పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.లక్ష ఎకరాలకు సాగునీరు – మెట్ట ప్రాంత రైతులకు వరం చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయితే ఏలూరు జిల్లాలోని చింతలపూడి, నూజివీడు నియోజకవర్గాల పరిధిలోని మెట్ట ప్రాంత రైతుల భూములకు కాలువల ద్వారా సమృద్ధిగా సాగునీరు అందుతుందని ఎంపీ ఆనందం వ్యక్తం చేశారు. కేవలం సాగునీరే కాకుండా, స్థానిక కాలువలు, చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీటి ఎద్దడి సమస్య కూడా పూర్తిగా సమసిపోతుందని వివరించారు. ఏలూరు పార్లమెంట్ ప్రజలకు డబుల్ ధమాకా ఒకవైపు పోలవరం ప్రాజెక్టు పనులు తుది దశకు చేరుకుంటున్నాయని, రాబోయే సంవత్సరంలోనే పోలవరం జాతికి అంకితం కానుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఇదే తరుణంలో చింతలపూడి ప్రాజెక్టు పనులు కూడా ప్రారంభం కావడం ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుల ప్రత్యేక పర్యవేక్షణలో రాబోయే రెండేళ్ల కాలంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.నేతలకు కృతజ్ఞతలు ఈ ప్రాజెక్టు కల సాకారం కావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్రానికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, నిమ్మల రామానాయుడులకు ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న ఈ మహా అభివృద్ధిని ప్రజలందరూ గమనించి, ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుంకర సూర్యనారాయణ ప్రథమ వర్ధంతి

నందిగామ: అక్టోబర్ 25 (ప్రజా వీక్షణం)

నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు శ్రీ సుంకర సూర్యనారాయణ గారి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి, మాజీ ఉపాధ్యక్షుడు వరదబోయిన విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొని సుంకర సూర్యనారాయణ గారి చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యర్రం రెడ్డి బాబురావు, నంద్రు శ్రీరామ్మూర్తి, చావలి సాంబశివరావు, దాసరి వెంకటరావు, చిరుమామిళ్ల శ్రీను, టి.వి.వి.ఎస్. శర్మ, దర్శి అర్జున్, బొమ్మిశెట్టి ఫణికుమార్, వేల్పుల స్వామి, బొబ్బలపాటి భాస్కర్, ఉప్పులూరి డేవిడ్ బాలు, ఎన్. లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల కిరణ్, వై. రామారావు, షేక్ సైదా, చింతలపూడి కేశవరావుతో పాటు ఇతర న్యాయవాదులు, అడ్వకేట్ క్లర్క్ వేల్పుల కోటి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



ర్యాగింగ్ కు చరమగీతం పాడాలి

బాపట్ల అర్బన్ సి.ఐ. ఆర్. రాంబాబు

బాపట్ల : అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)



ర్యాగింగ్ అనేది చట్టరీత్యా నేరమని,విద్యార్థులను వేధించడం, వారితో వికృత చేష్టలు చేయించడం వంటి చేష్టలు అత్యంత కఠినంగా పరిగణించబడతాయని బాపట్ల అర్బన్ సి.ఐ. ఆర్.రాంబాబు అన్నారు. వ్యవసాయ కళాశాలలో క్రొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులకు మరియు సీనియర్ విద్యార్థులకు మధ్య స్నేహపూర్వక వాతావరణం కలిగించడానికి,వారి మధ్య సత్సంబంధాలను పెంపొందించాలని ఉద్దేశ్యంతో నిర్వహించబడిన యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ వలన శిక్షకు గురైన విద్యార్థులు పాస్ పోర్ట్, వీసాలు పొందడం అసాధ్యమని, అంతేకాకుండా ప్రభుత్వరంగ ఉద్యోగాలకు, విదేశీ ప్రయాణాలకు అనర్హులుగా పరిగణించబడతారన్నారు. ర్యాగింగ్ నుండి విద్యార్థుల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1997 సం.లో ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ అమలులోకి తీసుకురాబడిందని, ఈ చట్టం ద్వారా ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థికి 6 నెలల నుండి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు10,000 రూపాయల వరకు జరిమానా విధించబడుతుందన్నారు.

గండేపల్లిలో హోరెత్తిన బొక్కా సురేష్ ప్రచారం

-సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలతో ప్రచారానికి శ్రీకారం.ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన సొసైటీ అధ్యక్షుడు మందడపు రాఘవయ్య

గండేపల్లి, అక్టోబర్ 25, (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. గండేపల్లి ఎంపీటీసీ కూటమి అభ్యర్థి బొక్కా సురేష్ ఎన్నికల ప్రచారం శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది.ముందుగా గండేపల్లి గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని చర్చి సంఘ కాపరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి నుండి ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ ప్రచార కార్యక్రమాన్ని గండేపల్లి సొసైటీ అధ్యక్షుడు మందడపు రాఘవయ్య తన చేతుల మీదుగా ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. మందడపు రాఘవయ్య మాట్లాడుతూ గండేపల్లి గ్రామ అభివృద్ధికి బొక్కా సురేష్ లాంటి యువ నాయకుడు అవసరమని అన్నారు. గతంలో గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాన్ని పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.బొక్కా సురేష్ మాట్లాడుతూ. తనను ఎంపీటీసీగా గెలిపిస్తే గండేపల్లి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రధాన సమస్యలైన తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యలతో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ముఖ్యంగా కీసర నుండి గండేపల్లి వచ్చే రోడ్డులో హెవీ వాహనాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు.ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉందని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగుతోందని అన్నారు. కాబట్టి స్థానికంగా కూడా కూటమి.అభ్యర్థిని గెలిపిస్తేనే గ్రామానికి నిధులు వస్తాయని, అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు.ఈ ప్రచారంలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, గండేపల్లిలో బొక్కా సురేష్ విజయం తథ్యమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మహిళలు హారతులు పట్టి బొక్కా సురేష్‌కి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, మహిళలు, సానుభూతిపరులు పాల్గొన్నారు.





ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
25 ఆదివారం అక్టోబర్ 2026
7
www.prajaveekshanam.in

చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత..

కూటమి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు: ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

వీరులపాడు మండల వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత

జుజ్జూరు అక్టోబర్ 24 (ప్రజా వీక్షణం)

వీరులపాడు మండలం జుజ్జూరు మండల కేంద్రమైన జుజ్జూరులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థులకు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ బీ-ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో నేరుగా ప్రజల ముందుకు వెళ్లి ఓట్లు అడిగే ధైర్యం లేక, ఓటమి భయంతో చంద్రబాబు ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల్లో అరాచకాలు సృష్టిస్తోందని విమర్శించారు.

చంద్రబాబు ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే ధైర్యంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించి విజయం సాధించేదని అన్నారు. కానీ అందుకు విరుద్ధంగా గ్రామాల్లో నామినేషన్లు వేయకుండా ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను భయపెడుతూ, బెదిరింపులకు దిగుతూ, దాడులకు పాల్పడుతూ అరాచకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు.

చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ, అబద్ధపు ప్రచారాలతో మోసం చేశారని విమర్శించారు. ప్రజలు ఓడిస్తారనే భయంతోనే ఈ విధంగా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పింఛన్లు తొలగిస్తామని, అమ్మ ఒడి రాదని, ఇతర సంక్షేమ పథకాలు అందకుండా చేస్తామని ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇదేనా మీరు చేస్తున్న మంచి పాలన అంటూ ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రశ్నించారు. ప్రజల మద్దతు, మహిళల ఆశీర్వాదం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే, జగనన్నకే ఉన్నాయని, అన్ని గ్రామాల్లో మెజారిటీ స్థానాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల రమేష్ బాబు, మాజీ జెడ్పీటీసీ కోటేరు ముత్తారెడ్డి, సీనియర్ నాయకులు కోటేరు సూర్యనారాయణ రెడ్డి, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.



ఈ-ఎస్సార్ గడువును డిసెంబర్ 31 వరకు పొడిగించాలి: ఏపీటీఎఫ్ (1938)

గడువు ఒత్తిడి వల్ల తప్పులు జరిగే అవకాశం ఉందన్న సంఘ నాయకులు

ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఏపీటీఎఫ్ (1938) పశ్చిమగోదావరి జిల్లా శాఖ

భీమవరం:అక్టోబర్ 24(ప్రజా వీక్షణం)

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉపాధ్యాయులు ఎన్నికల విధులు, ఇతర శాఖాపరమైన కార్యక్రమాలతో బిజీగా ఉండే అవకాశం ఉన్నందున, ఉపాధ్యాయుల ఈ-ఎస్సార్ పూర్తి చేసేందుకు విధించిన గడువును డిసెంబర్ 31, 2026 వరకు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) పశ్చిమగోదావరి జిల్లా శాఖ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణ, హరికృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించిన వివరాలను ఈ-ఎస్సార్‌లో నమోదు చేయడం, పరిశీలించడం, ధ్రువీకరించడం వంటి పనులను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాల్సి ఉంటుందని, ఈ తరుణంలో స్థానిక ఎన్నికల విధులు, ఇతర అధికారిక పనుల ఒత్తిడి కారణంగా ప్రస్తుత గడువులోగా ఈ-ఎస్సార్ ప్రక్రియను పూర్తి చేయడం ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా సర్వీసు వివరాల్లో ఎలాంటి తప్పులు జరగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయడానికి తగిన సమయం అవసరమని, గడువు ఒత్తిడి లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కల్పించడం వల్ల ఉపాధ్యాయులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని వారు పేర్కొన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పరిస్థితిని, స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఏర్పడే పనిభారాన్ని పరిగణనలోకి తీసుకుని, ఈ-ఎస్సార్ గడువును డిసెంబర్ 31, 2026 వరకు పొడిగిస్తూ తగు ఉత్తర్వులు జారీ చేయాలని ఏపీటీఎఫ్ (1938) పశ్చిమగోదావరి జిల్లా శాఖ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని ప్రకటనలో స్పష్టం చేశారు.



ఏలూరు జిల్లాలో హోరాహోరీగా సాగుతున్న రాజకీయాలు ..

ఒకచోట పసుపు కండువాలు.. మరోచోట ఫ్యాన్ గాలిలో భారీ చేరికలు!





- "ఇది కేవలం సాధారణ ఎన్నికల పోరు కాదు..

-ఎత్తులు, పైఎత్తులు, ఆధిపత్య పోరుతో సాగుతున్న ఒక రాజకీయ రణరంగం!"

ఏలూరు జిల్లా అక్టోబర్ 24(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని పోలవరం నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికల వేళ గ్రామీణ ప్రాంతాల్లో తారాస్థాయికి చేరింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసేసరికి,పోలవరం నియోజకవర్గాల్లో మారుతున్న సమీకరణాలు, తక్షణ వ్యూహాలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఎవరికి వారు ప్రత్యర్థులకు చెక్ పెట్టే వ్యూహంలో భాగంగా.. పార్టీ ఫిరాయింపుల పర్వానికి తెరలేపారు. ఈ క్రమంలో ఒకచోట ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ఊహించని షాక్ తగిలితే, మరోచోట అధికార కూటమి పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నిత్యం మారుతున్న ఈ ఉత్కంఠభరిత రాజకీయ పరిణామాల పూర్తి కథనం మీకోసం ప్రత్యేకంగా ప్రజా వీక్షణం పత్రికలో వెలువడింది.. కుక్కునూరులో వైసీపీకి కోలుకోలేని దెబ్బ.. టీడీపీలోకి భారీ వలసలు! కుక్కునూరు మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల రాజకీయం మరింత బలపడింది. ఇక్కడ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పోరు హోరాహోరీగా సాగుతోంది. ఈ ఎన్నికల తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే.. మొత్తం 10 ఎంపీటీసీ స్థానాలకు ఏకంగా 55 నామినేషన్లు దాఖలయ్యాయి. ఒకే స్థానానికి పలువురు పోటీ పడుతుండటంతో రాజకీయం రంజుగా మారింది.ఈ ఎన్నికల హడావుడిలో ప్రధాన ప్రతిపక్షమైన పార్టీ వైఎస్సార్‌సీపీకి ఊహించని షాక్ తగిలింది. మండలంలోని ప్రముఖ ఏలేరు గ్రామానికి చెందిన సుమారు 55 కుటుంబాలు వైస్సార్సీపీ లో ఉన్న పార్టీతో తమ బంధాన్ని తెంచుకున్నాయి. సీనియర్ నాయకులు తాళ్లూరి సురేష్ ఆధ్వర్యంలో వీరంతా ఒక్కసారిగా తెలుగుదేశం పార్టీలోకి క్యూ కట్టారు. శనివారం సాయంత్రం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన ఈ భారీ చేరికల వేడుకలో పార్టీ శ్రేణులు కోలాహలం సృష్టించాయి. ఈ కార్యక్రమంలో చావా నరసింహారావు, ఏపూరి చంద్రం, రావులపాటి రామ్మోహన్ రావు, జూస్తి చిన్న వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులతో పాటు వందలాది మంది కార్యకర్తలకు తాళ్లూరి సురేష్ స్వయంగా పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.స్థానిక నేతల శపథం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు, ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై తాము స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు నూతన సభ్యులు ప్రకటించారు. ఈసారి ఏలేరులో టీడీపీ జెండాను అత్యంత ఘనంగా ఎగురవేయడమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా శ్రమిస్తామని వారు గట్టిగా శపథం చేశారు. బుట్టాయిగూడెంలో సీన్ రివర్స్.. టీడీపీని వీడి వైసీపీలోకి భారీ చేరికలు! ఒకవైపు కుక్కునూరులో పసుపు జెండా ఎగురుతుంటే, మరోవైపు పోలవరం నియోజకవర్గ పరిధిలోని బుట్టాయిగూడెం మండలం గురుగుమిల్లి గ్రామంలో సీన్ పూర్తిగా రివర్స్ అయింది. ఇక్కడ కూటమి పార్టీకి స్థానికంగా గట్టి ఎదురుదెబ్బ తగులుతూ.. సుమారు 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నాయి.నాయకుల సమక్షంలో జోష్: పోలవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మరియు తెల్లం రాజ్యలక్ష్మి సమక్షంలో ఈ చేరికల కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, పండుగ వాతావరణంలో సాగింది. పార్టీలోకి వచ్చిన నూతన కుటుంబ సభ్యులకు వారు సాదరంగా స్వాగతం పలికి, పార్టీ కండువాలు కప్పారు.భవిష్యత్ కార్యాచరణ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ వైపే నేటికీ ప్రజల చూపు ఉందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికులా కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.తెరవెనుక వ్యూహాలు.. నాయకుల మాటల యుద్ధం! గ్రామాల్లో జరుగుతున్న ఈ వరుస చేరికలు కేవలం ఆరంభం మాత్రమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నామినేషన్ల ఘట్టం ముగిసిన తరుణంలో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఇంటింటి ప్రచారాలు, ఆత్మీయ సమావేశాలతో నియోజకవర్గాల్లో వాతావరణం వేడెక్కింది.కూటమి ప్రభుత్వం తమ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తుండగా,ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ విధానాలను, స్థానిక సమస్యలను ఎత్తిచూపుతూ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి.ఈ మాటల యుద్ధం మధ్యలో ఎవరికి వారు తమ బలాన్ని పెంచుకునేందుకు పార్టీ ఫిరాయింపులను ఆయుధంగా మలుచుకుంటున్నారు. క్లైమాక్స్ ఎటువైపు? ఉత్కంఠలో అభ్యర్థులు, ఓటర్ల నిర్ణయం ఏమిటి? ఒకరికొకరు వ్యూహాత్మకంగా చెక్ పెట్టుకుంటున్న ఈ తరుణంలో, ఎన్నికల సంఘం తదుపరి ప్రక్రియపై పూర్తి దృష్టి సారించింది. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ అత్యంత పకడ్బందీగా, ఎలాంటి వివాదాలకు తావులేకుండా విజయవంతంగా ముగిసింది.ఉపసంహరణ గడువు : ఇక ఇప్పుడు అందరి చూపు అక్టోబర్ 27న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు పైనే నిలిచింది. ఈ గడువు ముగిసిన తర్వాతే ఏ స్థానంలో ఎవరు బరిలో నిలుస్తున్నారనే అసలు అభ్యర్థుల తుది జాబితా స్పష్టం కానుంది. ఈ నపథ్యంలో అన్ని ప్రధాన పార్టీలు తమ అసమ్మతి నేతలను బుజ్జగించడం, వ్యూహాత్మక పొత్తులు కుదుర్చుకోవడం మరియు పకడ్బందీ ప్రచార ప్లాన్‌లపై దృష్టి పెట్టాయి. పార్టీల మారకాలు, నాయకుల మాటల యుద్ధాలు, ఆరోపణలు ఎలా ఉన్నప్పటికీ.. ఈసారి ఓటర్లు మాత్రం అత్యంత పరిణితితో వ్యవహరిస్తున్నారు. అభ్యర్థుల వ్యక్తిగత సేవా గుణం, గ్రామ అభివృద్ధి పట్ల వారి చిత్తశుద్ధిని బేరీజు వేసుకుంటూ తమ పవిత్రమైన ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. మరి ఈ స్థానిక పోరులో ఏ పార్టీ విజయధ్వంకా మోగిస్తుందో వేచి చూడాలి!

కుమ్రంభీం వర్ధంతికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు - ఎస్పీ నితికా పంత్

ఆసిఫాబాద్,అక్టోబర్, 24, (ప్రజా వీక్షణం)

కుమ్రంభీం వర్ధంతి సందర్భంగా జోడేఘాట్ లో నిర్వహించనున్న కార్యక్రమానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. ఈ నెల 26న జోడేఘాట్ లో జరిగే వర్ధంతి సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, భక్తులు, సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవారం జోడేఘాట్ లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణం, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలు, వాహనాల నియంత్రణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా చర్యలను సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, వాంకిడి సీఐ వేణుగోపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, కేరమేరి ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయ భవనానికి 40,000 రూపాయలు మంజూరి.

కమాన్ పూర్(ప్రజా వీక్షణం) అక్టోబర్ 24.

కమాన్ పూర్ మండల కేంద్రంలో గ్రంథాలయ పవన నిర్మాణానికి 40 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో 40 లక్షల రూపాయలు మంజూర య్యాయని తెలిపారు. త్వరలోనే మండల కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమిని సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. అక్క భవనం పూర్తయితే పాఠకులకు కూడా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.ఆయన వెంట సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, కాలేశ్వరం దేవస్థాన డైరెక్టర్ కాట సత్యం, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

GENERAL NEWS

25 ఆదివారం అక్టోబర్ 2026

8

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం దినపత్రిక

మాగల్లు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా ఘనంగా నామినేషన్ దాఖలు చేసిన కోట రమేష్

నందిగామ, అక్టోబర్. 24 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం మాగల్లు గ్రామ తెలుగుదేశం పార్టీ (ఛఐూ) ఎంపీటీసీ అభ్యర్థిగా కోట రమేష్ శుక్రవారం ఉత్సాహపూరిత వాతావరణంలో నామినేషన్ దాఖలు చేశారు.స్థానిక పార్టీ నాయకులు, వందలాది మంది కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయన భారీ ర్యాలీగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా కోట రమేష్ మాట్లాడుతూ.. మాగల్లు గ్రామ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తామని, ప్రజలందరి ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి కోట రమేష్ గెలుపు కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కూతురు వివాహానికి కేటిఆర్ ను ఆహ్వానిఉచిన మాజి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దంపతులు

చొప్పదండి ని.వ గంగాధర మండలం అక్టోబర్ 24,(ప్రజా వీక్షణం)

నందినగర్‌లోని నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దంపతులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వచ్చే నెల 22న జరగనున్న తమ చిన్న కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ కేటీఆర్ కు లగ్నపత్రికను అందజేసినట్లు తెలిపారు.



బాధిత ప్రజలకు అండగా నిలుస్తా

- మానవ హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాగర్

పెద్దపల్లిప్రతినిధి. (ప్రజా వీక్షణం)



వినియోగదారుల, మానవ హక్కుల పరిరక్షణ ,ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా జాతీయ స్థాయిలో పనిచేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థ ఉపభోక్త ఏవం మానవ అధికార్ రక్షా సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కల్లపెల్లి విజయసాగర్ నియమితుల య్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షులు ఆర్.కె. జైన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ సహారా బాను సూచనలు, సలహాల మేరకు జాతీయ నాయకత్వం ఈ నియామ కాన్ని ఖరారు చేసింది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లపెల్లి విజయసాగర్ మాట్లాడు తూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించి న జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్ర జలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ, పోలీస్ లేదా ఇతర అధికార యంత్రాంగం సకాలంలో స్పందించని పక్షంలో సంస్థ తరఫున బాధితులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ప్రజల గోడును, సమస్యలను ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లి, వారితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నా రు. వినియోగ దారుల హక్కులు, మానవ హక్కులపై క్షేత్రస్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామని,బాధితులకు న్యాయం జరిగేలా సంస్థ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఏపీ-తెలంగాణ సరిహద్దులో ఉరుములాంటి తనిఖీలు.. అక్రమ మద్యం రవాణాపై ఉక్కుపాదం!



-సార్వత్రిక ఎన్నికల వేళ జీలుగుమిల్లి బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా సాగుతున్న వాహనాల తనిఖీలు

-తెలంగాణ నుంచి ఏపీలోకి అక్రమ మద్యం ప్రవేశించకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఇన్స్పెక్టర్ కె. శ్రీనుబాబు ఆదేశం

-ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని పోలీసుల హెచ్చరిక

ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి అక్టోబర్ 24(ప్రజా వీక్షణం):

సార్వత్రిక ఎన్నికల (జనరల్ ఎలక్షన్స్) ఘట్టం సమీపిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్న ఉన్నతాధికారుల కఠిన ఆదేశాల మేరకు.. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖల అధికారులు సంయుక్తంగా అకస్మాత్తుగా రంగంలోకి దిగారు. శనివారం ఉదయం నుంచి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తూ సరిహద్దుల గుండా రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని తీవ్రంగా జల్లెడ పడుతున్నారు.రాష్ట్రంలో ఎన్నికల వేడి ఊపందుకుంటున్న నేపథ్యంలో, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం, అలాగే ఏలూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జారీ చేసిన ప్రత్యేక ఆదేశాల అనుసారమే ఈ భారీ తనిఖీలు చేపట్టారు.అక్రమ మద్యం గుండెల్లో గుబులు.. ప్రత్యేక నిఘా! సరిహద్ద చెక్ పోస్ట్ వద్ద విధుల్లో నిమగ్నమైన సిబ్బందిని ఉద్దేశించి జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ కె. శ్రీనుబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సరిహద్దుల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా, పొరుగున ఉన్న తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల నుంచి ఏపీలోకి అక్రమంగా తరలించే సుంకం చెల్లించని (నాన్-డ్యూటీ పెయిడ్) అక్రమ మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు.ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమ మద్యం, నగదు వంటి అసాంఘిక కార్యకలాపాలు సరిహద్దులు దాటే అవకాశం ఉన్నందున, అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని శ్రీనుబాబు స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు! ప్రస్తుతం ఎన్నికల కోడ్ కఠినంగా అమల్లో ఉన్నందున, సరిహద్దుల గుండా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలపై రికార్డులను తనిఖీ చేస్తున్నారు. ఈ ఆకస్మిక తనిఖీలతో సరిహద్దు ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేగింది.ఈ ఉమ్మడి తనిఖీ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎస్సై సుబ్రమణ్యం, ట్రైనీ ఎస్సై ఎల్. దుర్గా శ్రావణి, చెక్ పోస్ట్ ఎస్సై షేక్ బాజీ షాహిద్‌తో పాటు పలువురు పోలీస్, ఎక్సైజ్ శాఖలకు చెందిన సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా పాల్గొని వాహనాల రాకపోకలను నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ తనిఖీలు మరింత ముమ్మరంగా కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

రామడుగు రైతు వేదిక లో ఖేతి బచావో అభియాన్-2026 కార్యక్రమం:

రామడుగు:(ప్రజా వీక్షణం)



రామడుగు మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఖేతి బచావో అభియాన్-2026 కార్యక్రమంలో భాగంగా శనివారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త జే.విజయ్ హాజరై వారు మాట్లాడుతూ భూసార పరిరక్షణ సమతుల్య ఎరువుల వినియోగం లో రైతు సోదరులు యూరియాను విరివిగా వాడడం వలన రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వేయడం ద్వారా నేలలు నిస్సారంగా తయారు అయి చౌడు నేలలుగా మారుతున్నాయన్నారు.దీని ద్వారా చీడపీడల ఉధృతి పెరిగి పంట దిగుబడి చాలా వరకు తగ్గుతుందని దీనికిగాను పచ్చిరొట్ట ఎరువులైనటువంటి జనుము జీలుగా వర్మి కంపోస్ట్ ఎరువులను వాడటం వలన నేల ఆరోగ్యం కాపాడి అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు.ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం తో నీటి వనరులు తక్కువగా ఉండటం వలన వరికి బదులుగా ఆరు తడి పంటలైనటువంటి మినుము పెసర వేరుశనగ నువ్వులు పొద్దుతిరుగుడు శనగ మొక్కజొన్న పంటలు సాగు చేసుకోవాలని వారు సూచించారు. ఉద్యాన అధికారి కె.స్వాతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కలు 90%సబ్సిడీ పై ఒక మొక్కను20/-కె రైతుకు ఇవ్వడంతో పాటు70-90% సబ్సిడీ పై డ్రిప్ పరికరాలు ఒక ఎకరానికి ఒక సంవత్సరానికి 4200 రూపాయల చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు రైతుల ఖాతాల్లో జమచేయబడటం జరుగుతుందన్నారు.ఇతర పంటలలా కాకుండా ప్రతి నెల దిగుబడి వస్తుంది మరియు 30 సంవత్సరాల వరకు దిగుబడి కొనసాగునని కోతుల బెడదలేని ప్రకృతి వైపరీత్యాలకు నష్టం వాటిల్లని ఖచ్చితమైన మార్కెట్ వ్యవస్థ కలిగి స్థిరమైన ఆదాయాన్నిచ్చే ఆయిల్ పామ్ పంట సాగు చేసి రైతులు అధిక ఆదాయాన్ని పొందగలరని ఆసక్తి గల రైతులు వ్యవసాయ ఉద్యాన అధికారులను లేదా ఆయిల్ ఫెడ్ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఉద్యాన శాఖ ద్వారా రైతులకు వారు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో ఏడీఏ ప్రియదర్శిని రామడుగు సర్పంచ్ మహమ్మద్ మోహిజ్ దత్తోజిపేట సర్పంచ్ అంజలి ఆత్మ జిల్లా రైతు కమిటీ సభ్యులు భువన కుమార్ బిటియం స్రవంతి ఏఈవో లు అనంతరాజు సుమంజలి ప్రసన్న కుమార్ శిరీష అర్చన రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్నినో విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

నీటిని,విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి

సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేంద రెడ్డి

కరీంనగర్ అక్టోబర్ 24(ప్రజా వీక్షణం)



ఎల్నినో విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా సిద్ధంగా ఉందని ప్రజలు నీరు,కరెంటు విషయంలో పొదుపు పాటించాలని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ముకరంపురలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎల్నినో కారణంగా అనేక దేశాలు ఇబ్బందులు పడుతున్నాయని ఎన్నో ఏళ్ల తరువాత ఈ విపత్తు ఏర్పడిందని,ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం సూచించిన విధంగా సహకరించాలని కోరారు. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి సమస్య అదేవిధంగా విద్యుత్ కొరత సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున ఈ రెండింటి విషయంలో ప్రజలు పొదుపు పాటించాలని కోరారు.ఇది ప్రకృతి వైపరీత్యం వల్ల ఏర్పడిన విపత్తు అయితే ప్రతిపక్షాలు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ప్రభుత్వంపై తోసేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నాయని, ఇటువంటి సందర్భాలలో ప్రతి పక్షాలు భాద్యతగా వ్యవహరించాలని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా వైరస్ వ్యాప్తి విషయంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ భాద్యతగా వ్యవహరించలేదా అని ప్రశ్నించారు. ఎల్నినో విపత్తును ఎదుర్కొనేందుకు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ,ప్రభుత్వ పెద్దల నిర్ణయమే శిరోధార్యం నామినేటెడ్ పదవుల విషయంలో సుడా చైర్మన్ పదవి గురించి ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు నరేందర్ రెడ్డి సమాధానం చెప్తూ 30 సంవత్సరాలకు పైగా నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో టికెట్ ఆశించి భంగపడ్డా పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు ఎవరికి అవకాశం ఇచ్చినా వారితో కలిసి పనిచేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుడా చైర్మన్ గా నాకు అవకాశం కల్పించినందుకు ఎప్పటికీ కృతజ్ఞతభావంతో ఉంటానని సుడా ఛైర్మన్ గా కూడా ఎంతో నిబద్ధతతో పని చేశానని సుడాకు రెవిన్యూ జనరేట్ చేసి ఆ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఇంకా మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికే రీన్యూవల్ కోసం ప్రయత్నిస్తున్నానని నరేందర్ రెడ్డి పేరొన్నారు. కావాలని కొంతమంది లేనిదాన్ని ఉన్నట్టు చూపించి నాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ప్రయత్నాలు మానుకోవాలని ఎవరేమిటో ప్రజలకు తెలుసని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,లాయక్, షబానా మహమ్మద్,అస్థాపురం రమేష్,జీడి రమేష్,మామిడి సత్యనారాయణ రెడ్డి,సాయిరాం, బషీర్,భారీ, జిలుకర రమేష్,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
25 ఆదివారం అక్టోబర్ 2026
www.prajaveekshanam.in

ఫతేనగర్ రహదారిపై ఇనుప రాడ్ల అడ్డంకి!





-రోడ్ల పక్కనే నిల్వలు.. ప్రధాన రహదారిపై లోడింగ్, అన్‌లోడింగ్‌తో ట్రాఫిక్ కష్టాలు

- ఫతేనగర్ పారిశ్రామిక ప్రాంతంలో రహదారుల పక్కన ఇనుప రాడ్ల నిల్వలు, ట్రాఫిక్ సమస్యపై అధికారులు దృష్టి సారించాలి."

బోయిన్ పల్లి: అక్టోబర్ 25(ప్రజా వీక్షణం)

హైదరాబాద్ మహానగరంలో అత్యంత రద్దీగా ఉండే పారిశ్రామిక ప్రాంతాల్లో కూకట్ పల్లి నియోజకవర్గం జంట డివిజన్ల బాలానగర్, ఫతేనగర్ పరిధిలోని ఫతేనగర్ ప్రధానమైనది. పారిశ్రామిక కార్యకలాపాలు, వ్యాపార సముదాయాలు, వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా భారీ ఇనుప రాడ్లను నిల్వ చేయడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్‌లో రహదారుల పక్కనే ఇనుప రాడ్లను డంప్ చేసి ఉంచడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు ప్రధాన రహదారిపైనే వాహనాలను నిలిపి లోడింగ్, అన్లోడింగ్ ఇతర సరుకులను ఎక్కించడం, దించడం చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోంది.

- రోడ్లపైనే ఇనుప రాడ్లు.. ప్రజలకు తప్పని ఇబ్బందులు.....

ఫతేనగర్ పారిశ్రామిక ప్రాంతం కావడంతో వివిధ పరిశ్రమలకు చెందిన భారీ వాహనాలు, సరుకు రవాణా వాహనాలు నిరంతరం రాకపోకలు సాగిస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో రహదారులకు ఇరువైపులా భారీ ఇనుప రాడ్లను నిల్వ చేయడం వల్ల వాహనాల రాకపోకలకు అందుబాటులో ఉండే స్థలం తగ్గిపోతోంది. మరోవైపు సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ కోసం ప్రధాన రహదారిపై వాహనాలను నిలిపివేయడంతో ట్రాఫిక్ క్రమంగా పేరుకుపోతోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు, కార్లలో ప్రయాణించే వారు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో వాహనాలు ముందుకు కదలడానికి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

- ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలకు ఇక్కట్లు.....

ఫతేనగర్ ప్రాంతం సనత్‌నగర్, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాల మధ్య, బాలానగర్‌కు చేరువలో ఉండటంతో రవాణాపరంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. బేగంపేట, బల్కంపేట తదితర ప్రాంతాలకు ఉద్యోగాలు, ఉపాధి కోసం వెళ్లేవారు, వ్యాపార అవసరాల నిమిత్తం రాకపోకలు సాగించేవారు ఈ మార్గాన్ని అధికంగా వినియో గిస్తుం టారు. అంతేకాకుండా సమీపంలోని దుకాణ సముదాయాలు, షాపింగ్ కేంద్రాలకు వెళ్లే ప్రజలు, మహిళలు, విద్యార్థులు సైతం ఇదే మార్గంలో ప్రయాణిస్తుంటారు. ఇలాంటి కీలకమైన రహదారిపై ఇనుప రాడ్ల నిల్వలు, అడ్డదిడ్డంగా నిలిపిన భారీ వాహనాల కారణంగా ప్రజలు సమయానికి తమ గమ్యస్థానాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లకు ఇరువైపులా భారీ ఇనుప రాడ్లను నిల్వ చేయడం వల్ల వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలను గమనించడం కష్టమవుతోంది. ఇనుప రాడ్లు రహదారికి ఆనుకుని ఉండటం, వాహనాల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాదచారులు రహదారిపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడితే ప్రమాదాల ముప్పు మరింత పెరిగే అవకాశం ఉంది. పారిశ్రామిక అవసరాల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రహదారులను వినియోగించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

- అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.....

ఫతేనగర్ ప్రాంతంలో నెలకొన్న ఈ సమస్యపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారుల పక్కన అడ్డంకిగా ఉన్న భారీ ఇనుప రాడ్ల నిల్వలను తొలగించడంతో పాటు, ప్రధాన రహదారిపై సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ చేసే వాహనాలపై తగిన నియంత్రణ విధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పారిశ్రామిక కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా, అదే సమయంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి రహదారుల ఆక్రమణలు, ట్రాఫిక్ అంతరాయాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రహదారులను సురక్షితంగా, సాఫీగా ప్రయాణించేందుకు అనువుగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఫతేనగర్ రహదారులపై నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తారా? లేక ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు ఇలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

విద్యార్థుల సౌకర్యార్థం ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు

శ్రీ సూర్య దేవి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం జటాయు సేవా కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి(ప్రజా వీక్షణం) అక్టోబర్ : 24

విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో శ్రీ సూర్య దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం జటాయు ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం సారపాకలోని గాంధీనగర్ మండల ప్రాథమిక పాఠశాలలో తరగతి గదులకు ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో విద్యా, వైద్య రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్, శ్రీ సూర్య దేవి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా చేపడతాయని పేర్కొన్నారు.విద్యార్థుల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ యోగి సూర్యనారాయణ, జోన్ చైర్‌పర్సన్ బి. వెంకట్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం జటాయు అధ్యక్షులు బానోత్ మంగీలాల్, కార్యదర్శి కోపనాతి శాంతారావు, కోశాధికారి భాష్యం వెంకటరమణ, మాజీ అధ్యక్షులు ఎస్.ఎల్. కాంతారావు, సీనియర్ లయన్ సభ్యులు గోళ్ల భూపతిరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం కార్యదర్శి అనుగోజు నరసింహ చారి, లయన్ లేడీ యోగి శ్రీదేవి, లయన్స్ క్లబ్ ఆఫ్ సంపతి కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తి, లయన్ ఏ. రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. తెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.సేవే లక్ష్యం -- సమాజ అభివృద్ధే ధ్యేయం...!



కాళేశ్వరం పేరుతో ప్రజాధనం వృథా చేసిన కేసీఆర్.

ఎంపీ గడ్డం వంశీ కృష్ణ.

జయశంకర్ భూపాలపల్లి.(ప్రజా వీక్షణం), అక్టోబర్ 24:



కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు వరమని చెప్పి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ స్థాయిలో ప్రచారం చేసుకున్నారని, కానీ నేడు అదే ప్రాజెక్ట్ రాష్ట్రంపై ఆర్థిక భారంగా మారిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తీవ్ర విమర్శలు చేశారు.మొదట సుమారు రూ.80 వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన ప్రాజెక్ట్‌ను రీడిజైన్‌ల పేరుతో రూ.1.5 లక్షల కోట్ల వరకు పెంచారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ప్రాజెక్ట్‌లో కుంగిపోయిన నిర్మాణాలను పునరుద్ధరించి పూర్తిస్థాయిలో నడపాలంటే మరో రూ.25 వేల కోట్ల భారం రాష్ట్రంపై పడే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రాజెక్ట్ నిర్వహణకే ఏటా సుమారు రూ.10 వేల కోట్ల విద్యుత్ ఖర్చు అవుతుందని, దాదాపు 8,500 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుందని పేర్కొన్నారు. మరోవైపు రుణాలపై వడ్డీ, అసలు చెల్లింపులు కలిపి సుమారు రూ.14 వేల కోట్ల వరకు భారంగా మారుతున్నాయని అన్నారు. రెండు మూడు బ్యారేజీలు కుంగితే రూ.500 లేదా రూ.1,000 కోట్లు పెడితే సరిపోతుందని చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించడమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు.కాళేశ్వరం పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును వృథా చేశారని ఎంపీ వంశీ కృష్ణ ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రానికి శాశ్వత ఆస్తిగా కాకుండా భారీ అప్పులు, నిర్వహణ ఖర్చులతో కూడిన భారంగా మార్చారని అన్నారు.రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరిగిన వ్యయాలు, డిజైన్ మార్పులు, నిర్మాణ వైఫల్యాలపై పూర్తి స్థాయి పారదర్శకత తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

పుష్కర పనులను వేగవంతం చేయాలి

దేవాదాయశాఖ కమిషనర్ హన్మంతరావు.

జయశంకర్ భూపాలపల్లి.(ప్రజా వీక్షణం),

అక్టోబర్ 24:



గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరంలో పుష్కరఘాట్ల అభివృద్ధి పనులతో పాటు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కాళేశ్వరం క్షేత్రంలో పర్యటించిన కమిషనర్ దేవాదాయ, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టిన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ ప్రత్యేకంగా పరిశీలించారు. అన్ని నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టి, అవసరమైనంత మంది కార్మికులను నియమించి షిఫ్టుల వారీగా పనులు నిర్వహించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అక్షరాభ్యాస మండపం, అద్దాల మండపం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఆలయ పునర్నిర్మాణాన్ని రూపొందించిన ప్రణాళికకు, సంప్రదాయ వాస్తు నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి మార్పులు, వ్యత్యాసాలు చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంక్రీట్ పనుల్లో వైబ్రేటర్లను వినియోగించాలని, గోనె సంచులు, వరి గడ్డితో తగిన విధంగా వాటర్ క్యూరింగ్ చేపట్టాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి పటిష్ఠంగా పూర్తి చేయాలన్నారు.వచ్చే నెల 4వ తేదీన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాళేశ్వరం పర్యటనకు రానున్న నేపథ్యంలో అప్పటిలోగా పనుల్లో గణనీయమైన పురోగతి సాధించాలని, నిర్మాణాలు స్పష్టమైన రూపు సంతరించుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తాగునీరు, రహదారులు, పార్కింగ్, వీఐపీ ఘాట్లు తదితర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలన్నారు. గత పుష్కరాల సందర్భంగా ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రించేందుకు అవసరమైన ప్రాంతాల్లో వాచ్ టవర్లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పుష్కరఘాట్లకు ఇరువైపులా ర్యాంపుల నిర్మాణం చేపట్టాలని, గోదావరిలో పుష్కర స్నానాలు ఆచరించే భక్తుల భద్రతకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కాళేశ్వరంలో ఆలయ పునర్నిర్మాణ పనులతో పాటు గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ పర్యటనలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, దేవాదాయ, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లారీ డ్రైవర్లు, క్లీనర్లకు లాభాల వాటా చెల్లించాలి - ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ డిమాండ్

ఆసిఫాబాద్, అక్టోబర్, 24, (ప్రజా వీక్షణం)

కైరుగూడ ఓపెన్ కాస్ట్ నుంచి గోలేటి సీహెచ్ పీ కి బొగ్గు రవాణా చేస్తున్న లారీ డ్రైవర్లు, క్లీనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లాభాల్లో వాటా రూ. 5,500 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి ఏరియా (గోలేటి) డీజీఎం పర్సనల్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.శుక్రవారం జీఎం కార్యాలయంలో డీజీఎంను కలిసిన ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు అంబాల ఓదెలు మాట్లాడుతూ, బొగ్గు రవాణా చేస్తూ సింగరేణి సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి లాభాలు రావడంలో లారీ డ్రైవర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.అర్హులైన డ్రైవర్లు, క్లీనర్లందరికీ లాభాల వాటా చెల్లించాలని, చెల్లించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.



GENERAL NEWS
25 ఆదివారం అక్టోబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

మణుగూరు శ్మశానవాటికలో దుర్భర పరిస్థితులు...!



తుమ్మ చెట్లు.. పిచ్చి మొక్కలతో నిండిన ప్రాంగణం



నడవడానికి కూడా ఇబ్బందులు.. పట్టించుకునే అధికారులెక్కడ...?

శ్మశానవాటిక పరిశుభ్రతపై మున్సిపల్ అధికారుల దృష్టి ఎప్పుడు...?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి(ప్రజా వీక్షణం)అక్టోబర్ : 24

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్మశానవాటిక పరిస్థితి అధ్వానంగా మారిందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. శ్మశానవాటిక ప్రాంగణంలో తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. మృతుల అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబ సభ్యులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రాంగణం పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పేరుకే మున్సిపాలిటీ.. నిర్వహణపై నిర్లక్ష్యమా...?

ప్రజలకు అత్యవసరమైన శ్మశానవాటికలో పరిశుభ్రత, సౌకర్యవంతమైన నడకదారులు అందుబాటులో ఉండాలి. అయితే తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో శ్మశానవాటికకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు శుభ్రత పనులు చేపట్టాల్సిన సంబంధిత సిబ్బంది, పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఈ పరిస్థితిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అంత్యక్రియల సమయంలోనూ తప్పని అవస్థలు...!

కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధలో ఉండే ప్రజలకు అంత్యక్రియల సమయంలో అదనపు ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ యంత్రాంగంపై ఉంది. శ్మశానవాటికలోకి వెళ్లే మార్గాలు, అంతర్గత నడకదారులు సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలి. పెరిగిపోయిన తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించాలి...!

మణుగూరు మున్సిపల్ అధికారులు తక్షణమే శ్మశానవాటికను పరిశీలించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మొక్కలను తొలగించడంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలి. శ్మశానవాటిక నిర్వహణకు క్రమబద్ధమైన ప్రణాళిక రూపొందించి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి. ప్రజలకు అవసరమైన సదుపాయాలపై కూడా సమీక్ష నిర్వహించి లోపాలను సరిదిద్దాలని కోరుతున్నారు.

ప్రజల ప్రశ్న ఒక్కటే...

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్మశానవాటిక పరిస్థితి అధికారుల దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ప్రజలకు అత్యవసరమైన ఈ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ అధికారులు ఎప్పుడు చర్యలు చేపడతారు? ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్మశానవాటికకు కొత్త రూపు తీసుకొస్తారా అనే ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి శ్మశానవాటికను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

నిజామాబాద్, అక్టోబర్ 24 :



జిల్లాలో ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం లోటు ఏర్పడి కరువు పరిస్థితులు తలెత్తే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చైర్మన్‌గా వ్యవహరించనుండగా, జిల్లా వ్యవసాయ అధికారిని మెంబర్ కన్వీనర్‌గా, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, నీటిపారుదల శాఖ జిల్లా అధికారి, మిషన్ భగీరథ సూపరింటెండింగ్ ఇంజినీర్, ఎన్‌పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు కమిటీ సభ్యులుగా ఉన్నారు.కరువు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడం, వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం, కరువు నివారణ ప్రణాళిక అమలు తీరును నిశితంగా పరిశీలించడం తదితర బాధ్యతలను ఈ కమిటీ నిర్వర్తిస్తుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. వర్షపాతం లోటు, భూగర్భ జలాల స్థితిగతులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలను ప్రతి వారం సమీక్షించడం,ప్రభావిత గ్రామాలను సందర్శించి పరిస్థితులను అంచనా వేసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం,సంబంధిత శాఖల ద్వారా కరువు నివారణ చర్యల అమలును పర్యవేక్షించడం,పంటల వైవిధ్యీకరణ, తాగునీటి సరఫరా, పశువులకు దాణా, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై జిల్లా స్థాయి కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు.కరువు ప్రభావం నెలకొనేందుకు అవకాశం ఉన్న మండలాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి తక్షణ నివారణ చర్యలు చేపట్టడం, వాస్తవ పరిస్థితులపై రోజువారీ నివేదికలను సమర్పిస్తుందని, తద్వారా ప్రభుత్వానికి అవసరమైన సమాచారాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

వెట్టిచాకిరి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి





స్వేచ్ఛా రథం' ప్రచార వాహనం ప్రారంభం

----జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

: 23.10. మెదక్ జిల్లా(ప్రజా వీక్షణం) ప్రతినిధి,

వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు.శనివారం మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కార్మిక శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంస్థ సమన్వయంతో వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెట్టిచాకిరి, బలవంతపు శ్రమ నుంచి కార్మికులకు విముక్తి కల్పించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. కార్మికులు తమ హక్కులను తెలుసుకోవాలని, వారి రక్షణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఇటుక బట్టీలు, చేపలు, రొయ్యల పెంపక కేంద్రాలు, గనులు, రాతి క్వారీలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇతర అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు ఈ ప్రచార వాహనం ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వెట్టిచాకిరి బాధితులు, అటువంటి పరిస్థితులను గుర్తించిన ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 080-69434343ను సంప్రదించి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక కళాజాత బృందం వెట్టిచాకిరి నిర్మూలనపై ప్రదర్శన ఇవ్వనున్నారన్నారు. అనంతరం వెట్టిచాకిరి నిర్మూలనపై అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తామని అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు సత్యేంద్ర ప్రసాద్,తిరుపతి,సయ్యద్ కౌమార్దీన్,ఎఫ్ఎ చైర్మన్ఉప్పలయ్య, మెదక్ సి ఐ రాజశేఖర్,నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ విస్తీర్ణం పెంపుదల, కలప,జంతువుల స్మగ్లింగ్ అరికట్టడమే ధ్యేయం

---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

24-10- మెదక(ప్రజా వీక్షణం) ప్రతినిధి,



శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , జిల్లా అటవీ సంరక్షణ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి , పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో అడవుల సంరక్షణకు ,పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, సరిహద్దులను జియో-ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించారు. పోడు భూముల సమస్యలు, అక్రమ కలప రవాణా వన్యప్రాణుల వేటను అరికట్టడానికి అటవీ , పోలీస్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజలకు, యువతకు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, అటవీ సంరక్షణలో వారిని భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ శాఖ అధికారి జో జి మాట్లాడుతూ..అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అడవుల రక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,డిఎస్పీ ప్రసన్న కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

స్థానిక యువకులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి డిమాండ్.

కమాన్ పూర్ (ప్రజా వీక్షణం)అక్టోబర్ 24.

ఓబి బర్డెన్ పనుల్లో స్థానికులకే అవకాశం ఇవ్వాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ3ఏపిఏ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్ట్1కు చాలా సుదీర్ఘమైన చరిత్ర ఉన్నది. 1975లో మొదటి ఓపెన్ కాస్టుగా భూమి పూజ గావించి 80వ దశకంలో బొగ్గును వెలికితీయడం ప్రారంభించింది. నాటి నుండి నేటి వరకు ఉత్పత్తిలో సింగరేణిలో ఎప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తూ కంపెనీకి అనేక లాభాలు గడిస్తూ అక్షయపాత్రగా ఉన్న ఓపెన్ కాస్ట్ నేడు అరకొర కార్మికులతో సతమతమవుతున్నది. సుమారు 50 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా బొగ్గును కార్మికులే ఉత్పత్తి చేస్తూ రాష్ట్రానికి కరెంటు ఉత్పత్తి కి బొగ్గును అందించి పరోక్షంగా కరెంటు ఉత్పత్తికి తన వంతు కృషిని అందించింది. డ్రాగ్ లైన్ లాంటి పెద్ద యంత్రాలను ప్రధమంగా ఓ సి వన్ లోనే ప్రవేశపెట్టి ఉత్పత్తిని ఎన్నో రెట్లు వేగవంతం చేసి కంపెనీకి అనేక కోట్ల లాభాలు ఆర్జించి పెట్టిన ఓసిపి వన్ నేడు ప్రైవేటు కాంట్రాక్టర్ల చేతిలో బందీ అయిపోయింది. సంస్థ మనుగడని ధ్యేయంగా పెట్టుకొని ఇక్కడ పనిచేసే ఉద్యోగులు అంకితభావంతో క్రమశిక్షణకు మారుపేరుగా ఉత్పాదకత సాధిస్తూ సింగరేణికే తలమానికంగా నిలుస్తూ వచ్చారు .ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులు పూర్తిస్థాయి శ్రమను బొగ్గు ఉత్పత్తికి తద్వారా రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహాయంగా శిక్షణ పొందిన సైనికుల వలె పనిచేస్తూ వచ్చారు. అనేక రికార్డులు, రివార్డులు తీసుకుంటూ పేరు ప్రఖ్యాతులు సాధించారు. ఈ సింగరేణి తల్లి మమ్ములను ఆదరించి అన్నం పెట్టిందనే విజ్ఞతతో క్రమశిక్షణకు మారుపేరుగా అంకిత భావంతో పనిచేస్తూ సంస్థను ముందుకు తీసుకు వెళ్తూ ప్రైవేటు కంపెనీల కంటే మెరుగ్గా పనిచేస్తూ తామెంటో అనేకమార్లు నిరూపించుకున్నారు. గతంలో ప్రైవేటు ఓబి కాంట్రాక్టర్ తన చేతగానితనం వల్ల కంపెనీ అప్పగించిన పనిని సక్రమంగా నిర్వర్తించక పారిపోతే అదే పనిని, ఇక్కడి కార్మికులు పూర్తి చేసి కంపెనీ గర్వపడేలా తమ యొక్క సేవలను అందించారు. రెండుసార్లు ఉత్పత్తిలో ఉత్పాదకతలో ఎన్వీరాన్మెంటులో అతి తక్కువ ప్రమాదాలను నమోదు చేస్తూ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన ఘని సింగరేణి సంస్థలు ఒకే ఒక్క గని ఓసిపి 1 . ఇంత మంచి రికార్డు ఉన్న ఈ గనిని అధికారుల సరైన ప్లానింగ్ లేకుండా, పర్యావరణ సరైన సమయంలో అనుమతులు తీసుకురావడంలో విఫలం చెంది నేటి పరిస్థితికి పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది ఓబి కాంట్రాక్టు దక్కించుకున్న సుశీ ఇన్ఫ్రా కంపెనీ భూనిర్విసిత మరియు స్థానికులకే 80% ఉద్యోగావకాశాలు ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో ఓబీ పనులను జరగనివ్వబోమని ఓబి కాంట్రాక్టర్ ను హెచ్చరిస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం చేస్తున్న ప్రైవేటీకరణకు జాతీయ సంఘాలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది ఇంత ప్రైవేటీకరణ జరుగుతున్నప్పటికీ జాతీయ సంఘాల స్పందన లేకపోవడం హాస్యాస్పదం, ఈ సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా ఉన్నాయని కార్మికులు భావిస్తున్నారుఈ సమావేశంలో కేంద్ర సంయుక్త కార్యదర్శి దేవ శ్రీనివాస్ ఒసిపి1 పిట్ సెక్రటరీ గిటుకు శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సైండ్ల సత్యనారాయణ సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంతరావు బ్రాంచ్ సెక్రటరీలు అల్లం తిరుపతి గండి శ్రీనివాస్ ఒసిపి2 అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వీరగోని సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



రంగరావు పల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం

చొప్పదండి ని.వ గంగాధర మండలం అక్టోబర్ 24.(ప్రజా వీక్షణం)



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజల సౌకర్యం కొరకు శ్రీ వరుణ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం శనివారం నిర్వహించారు.ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి తక్కువ ధరకు కళ్లద్దాలు, కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య, ఉపసర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి, వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, కంటి వైద్యులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

25 ఆదివారం అక్టోబర్ 2026

II

www.prajaveekshanam.in



జపాన్ క్రీడాకారిణి హినా అకేచిపై విజయం

ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ చేరిన పీవీ సింధు



భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ చేరుకున్నారు. శనివారం జరిగిన సెమీ ఫైనల్‌లో జపాన్ క్రీడాకారిణి హినా అకేచిపై విజయం సాధించి, ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నారు. శనివారం పీవీ సింధు-హినా అకేచి మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఇది మూడు గేమ్‌ల మ్యాచ్. ఈ మ్యాచ్‌లో 21-10, 20-22, 21-16తో హినా అకేచిపై సింధు విజయం సాధించింది.దాదాపు ఒక గంట 13 నిమిషాలపాటు మ్యాచ్ సాగింది. ఈ మ్యాచులో విజయంతో సింధు ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ చేరింది. ఫైనల్‌లో దక్షిణ కొరియా క్రీడాకారిణి, వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకర్ అన్ సే యంగ్‌తో తలపడనుంది. ఇది సింధు రెండో సూపర్ 750 ఫైనల్ మ్యాచ్. గత జూలైలో పీవీ సింధు జపాన్ ఓపెన్‌లో విజయం సాధించింది. ఉమెన్స్ సింగిల్స్ టైటిల్ సాధించింది. సింధు ప్రస్తుతం ప్రపంచంలో 11వ ర్యాంకులో కొనసాగుతోంది.ఈ రోజు సింధు సెమీ ఫైనల్ మ్యాచ్ గెలిచిన జపాన్ క్రీడాకారిణి అకేచి వయసు 21కాగా.. ఆమె 22వ ర్యాంకులో కొనసాగుతోంది. ఇప్పుడు సింధు వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకులో ఉన్న క్రీడాకారిణితో తలపడనుండటంతో ఈ మ్యాచ్ ఆసక్తికరంగా నిలవనుంది. ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది. సింధు ఒలంపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన సంగతి తెలిసిందే.

తిలక్ వర్మ హాఫ్ సెంచరీ..

ఉత్కంఠ పోరులో గెలిచిన టీమిండియా



ఇండియా-న్యూజిలాండ్ జట్ల మధ్య శనివారం జరిగిన రెండో టీ20లో టీమిండియా విజయం సాధించింది. చివరి వరకు ఉత్కంఠ సాగిన ఈ మ్యాచ్ అభిమానులకు అసలైన మజాను అందించింది. యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ అర్ధ సెంచరీతో చెలరేగడంతో టీమిండియాకు విజయం దక్కింది. మొదట టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది.అనంతరం 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు త్వరగా వికెట్లు కోల్పోయింది. 4.4వ ఓవర్‌లో, 40 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఓపెనర్ సంజూ శాంసన్ 14 పరుగులకు ఔటయ్యాడు. ఆ తర్వాత వైభవ్ సూర్యవంశీ 4 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. చాలా రోజుల తర్వాత టీ20లోకి ఎంట్రీ ఇచ్చిన వైభవ్ నిరాశపరిచాడు. ఆ తర్వాత జట్టు 56 పరుగుల వద్ద అభిషేక్ శర్మ (27 పరుగులు) ఔటయ్యాడు. దీంతో టీమిండియా 56 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 7 పరుగులు మాత్రమే చేసి 4వ వికెట్‌కు వెనుదిరిగాడు.అప్పటికే బ్యాటింగ్‌లో ఉన్న అక్షర్ పటేల్ కూడా వెంటనే ఔటయ్యాడు. దీంతో 71 పరుగులకే టీమిండియా 5 వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులో తిలక్ వర్మ, నమన్ ధీర్ ఉన్నారు. తిలక్ వర్మ నెమ్మదిగా ఆడుతూ వికెట్లు పడకుండా కాపాడాడు. నమన్ ధీర్ మాత్రం తనదైన దూకుడు శైలిలో ఆడుతూ జట్టు స్కోరును పరుగులెత్తించాడు. అయితే, 14.5వ ఓవర్‌లో, జట్టు స్కోరు 113 ఉన్నప్పుడు నమన్‌ధీర్ కూడా ఔటయ్యాడు. 31 పరుగులు చేసిన నమన్ ధీర్ మిచెల్ శాంట్నర్ బౌలింగ్లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.దీంతో నితీష్ కుమార్ రెడ్డి బ్యాటింగ్‌కు దిగాడు. ఈ దశలో భారత జట్టు విజయానికి 30 బంతుల్లో 68 పరుగులు అసవరం. ఇప్పుడు క్రీజులో తిలక్ వర్మ, నితీష్ రెడ్డి ఉన్నారు. ఇద్దరు తెలుగువాళ్లు భారత జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. మొదట నితీష్ రెడ్డి దూకుడుగా ఆడాడు. ఆ తర్వాత తిలక్ కూడా దూకుడు పెంచుతూ లక్ష్య ఛేధనకు కృషి చేశారు. తిలక్ వర్మ 25 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. చివరి ఓవర్లో భారత జట్టు విజయానికి 11 పరుగులు అవసరం.అయితే, ఒక బంతి మిగిలి ఉండగానే భారత జట్టు 181 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేధించింది. తిలక్ వర్మ 26 బంతుల్లో 51 పరుగులు, నితీష్ రెడ్డి 13 బంతుల్లో 26 పరుగులు చేసి, జట్టుకు విజయాన్ని అందించారు. చివరి ఓవర్ వరకు మ్యాచ్ ఉత్కంఠగా సాగడంతో క్రికెట్ అభిమానులకు అసలైన మజా అందించింది.



నిరాశపరిచిన సూర్యవంశీ..

ఇండియా 70/5

భారీ షాట్లతో అలరిస్తాడనుకున్న వైభవ్ సూర్యవంశీ విఫలమయ్యాడు. కివీస్‌తో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్‌లో అతను నిరాశపరిచాడు. 8 బంతులు ఆడి కేవలం 4 రన్స్ మాత్రమే చేసి క్యాచ్ అవుట్ అయ్యాడు. టీనేజర్ సూర్యవంశీ మెరుపుల కోసం ఎదురుచూసిన క్రికెట్ ఫ్యాన్స్‌కు నిరాశే ఎదురైంది. ఆ యువ బ్యాటర్ క్రైస్ట్‌చర్చ్ పిచ్‌పై రాణించలేకపోయాడు. వాస్తవానికి బ్రేస్‌వెల్ బౌలింగ్‌లో అతను దాదాపు క్యాచ్ అవుటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఉన్న జాకబ్స్ బంతిని అందుకోలేకపోయాడు. స్టేడియంలోని ఫ్లడ్‌లైట్ల వెలుతురు వల్ల జాకబ్స్ ఆ క్యాచ్‌ను తీసుకోలేదు. అయితే ఆ తర్వాత నాథన్ స్మిత్ వేసిన ఓవర్‌లో కవర్ డ్రైవ్ ఆడబోయిన సూర్యవంశీ ఈజీ క్యాచ్ ఇచ్చేశాడు.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 180 రన్స్ చేసింది. తాజా సమాచారం ప్రకారం ఇండియా 10.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 70 రన్స్ చేసింది.

తిలక్ వర్మ ప్రపంచ రికార్డు.. టీ20ల్లో ఒకే ఏడాది అత్యధిక క్యాచ్‌లు!

-2026లో ఇప్పటివరకు 26 క్యాచ్‌లు అందుకున్న తిలక్

-ఇండోనేషియా ఆటగాడు డానిల్సన్ హవోయే రికార్డు అధిగమించిన తిలక్

-న్యూజిలాండ్‌తో రెండో టీ20లో సీఫెర్ట్, మిచెల్ క్యాచ్‌లతో రికార్డు ఖరారు

-30 ఇన్నింగ్స్‌ల్లో 26 క్యాచ్‌లు అందుకున్న భారత వైస్ కెప్టెన్



భారత టీ20 జట్టు వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అరుదైన రికార్డు సృష్టించాడు. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ఫీల్డర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌తో శనివారం హాగ్లీ ఓవల్‌లో జరిగిన రెండో టీ20లో రెండు క్యాచ్‌లు పట్టడంతో ఈ ఘనత సాధించాడు. దీంతో ఇండోనేషియా ఆటగాడు డానిల్సన్ హవోయే పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు.2026లో ఇప్పటివరకు తిలక్ వర్మ 30 ఇన్నింగ్స్‌ల్లో 26 క్యాచ్‌లు అందుకున్నాడు. 2025లో డానిల్సన్ హవోయే 25 క్యాచ్‌లు పట్టగా.. తిలక్ ఆ సంఖ్యను దాటేశాడు. రెండో టీ20కి ముందు ఈ రికార్డు సాధించాలంటే తిలక్ మరో రెండు క్యాచ్‌లు పట్టాల్సి ఉంది. న్యూజిలాండ్ ఓపెనర్ టిమ్ సీఫెర్ట్, డారిల్ మిచెల్‌ను పెవిలియన్‌కు పంపడంలో అతడు కీలక పాత్ర పోషించాడు.భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో సీఫెర్ట్ భారీ షాట్‌కు ప్రయత్నించి బంతిని సరిగ్గా కనెక్ట్ చేయలేకపోయాడు. కవర్స్ ప్రాంతంలో ఉన్న తిలక్ సులభంగా క్యాచ్ అందుకున్నాడు. ఆ తర్వాత భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో మిచెల్ బ్యాట్‌కు తగిలిన బంతి పైకి లేవగా.. వెనక్కి కదులుతూ తిలక్ అద్భుతంగా క్యాచ్ పట్టాడు. భారత జట్టులోకి తిరిగి వచ్చిన భువనేశ్వర్‌కు ఇది తొలి వికెట్‌గా నిలిచింది.ఈ జాబితాలో యూఏఈ ఆటగాడు మహమ్మద్ వసీమ్ 2024లో 24 క్యాచ్‌లతో మూడో స్థానంలో ఉన్నాడు. మలేసియాకు చెందిన షార్విన్ మునియాండి 2025లో 21 క్యాచ్‌లు అందుకున్నాడు. ఉగాండా ఆటగాడు బ్రియాన్ మసాబా (2023), బంగ్లాదేశ్ ఆటగాడు తంజిద్ హసన్ (2025) చెరో 20 క్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

ఎయిర్‌పోర్ట్‌లో చుట్టుముట్టి తాకారు:

నటి అనుపమ పరమేశ్వరన్ ఆవేదన



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తనకు ఎయిర్‌పోర్ట్‌లో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు. కొందరు వ్యక్తులు తనను చుట్టుముట్టి, అనుమతి లేకుండా ఫొటోలు తీయడమే కాకుండా అసభ్యంగా తాకారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను మానసికంగా ఎంతో ఇబ్బంది పెట్టిందని తెలిపారు.వివరాల్లోకి వెళ్తే, ఇటీవల ఓ ఎయిర్‌పోర్ట్‌లో లగేజీ కోసం ఒంటరిగా వేచి చూస్తున్న సమయంలో కొందరు తన వద్దకు వచ్చారని అనుపమ చెప్పారు. మొదట మాట్లాడేందుకు ప్రయత్నించి, ఆ తర్వాత తన అనుమతి లేకుండానే ఫొటోలు తీయడం మొదలుపెట్టారని వివరించారు. క్షణాల్లో జనం తనను చుట్టుముట్టారని, ఫొటోలు తీస్తూ తనను తాకారని, ఆ సమయంలో ఏం చేయాలో పాలుపోలేదని ఆమె పేర్కొన్నారు.అభిమానులతో ఫొటోలు దిగడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అనుపమ స్పష్టం చేశారు. అయితే, కొందరు ప్రవర్తించే తీరు, హద్దులు మీరడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇలాంటి సమయాల్లో ఎవరు ఎలా ప్రవర్తిస్తారో, ఎక్కడ తాకుతారో తెలియక భయమేస్తుందని ఆమె అన్నారు. నటీనటుల వృత్తి జీవితంలో అభిమానులతో ఫొటోలు దిగడం సాధారణమే అయినా, కచ్చితంగా కొన్ని హద్దులు పాటించాలని సూచించారు. సమాజంలో సాధారణ మహిళలు కూడా ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి ధైర్యాన్ని మెచ్చుకోవాలని అనుపమ పేర్కొన్నారు.

సింగ' సినిమా పవర్‌ఫుల్ పోస్టర్ రిలీజ్



టి. గోపీచంద్ ప్రతిష్టాత్మక యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సింగ' శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వి. వెంకట్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. మలయాళ నటి అనార్కలి నాజర్ ఈ చిత్రంతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్, గోపీచంద్ ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ ఎనౌన్స్‌మెంట్.. రా అగ్రెషన్, ఇంటెన్స్ ఎమోషన్స్ తో కూడిన వరల్డ్ ని ప్రజెంట్ చేసింది.తాజాగా చిత్ర బృందం కీలకమైన షూటింగ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. దీంతో సినిమా చిత్రీకరణ 50 శాతం పూర్తయింది. అద్భుతమైన ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ స్పెషల్ సెట్స్‌ను నిర్మించి, కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇప్పటివరకు జరిగిన షూటింగ్ పై మేకర్స్ చాలా హ్యాపీగా ఉన్నారు. సినిమా అనుకున్న విధంగా అద్భుతంగా రూపుదిద్దుకుంటోంది.మేకర్స్ తాజాగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌లో గోపీచంద్ పవర్‌ఫుల్ అవతార్‌లో కనిపిస్తున్నారు. మిస్టీరియస్ అడవిలోని ఓ రాతి గుట్టపై నిలబడి, డార్క్ బ్లూ సంప్రదాయ దుస్తుల్లో, రఫ్ లుక్‌తో కనిపిస్తున్న గోపీచంద్, పాత్రలోని ఇంటెన్స్ ప్రజెంట్ చేస్తున్నారు. ఆయన చేతిలో ఉన్న భారీ, ప్రత్యేకమైన డిజైన్‌తో రూపొందించిన ఆయుధం పాత్రను మరింత పవర్ ఫుల్ గా చూపిస్తోంది.నెక్ట్ షెడ్యూల్ కోసం మరింత భారీ సెట్స్‌ను నిర్మిస్తున్నారు. డిసెంబర్ నుంచి ఈ షెడ్యూల్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.నిర్మిస్తున్నారు.'సింగ'లో గోపీచంద్ మునుపెన్నడూ చూడని పవర్‌ఫుల్ అవతార్‌లో కనిపించనున్నారు. ఇంటెన్స్ యాక్షన్‌తో పాటు భావోద్వేగాలు, డ్రామా కలగలిపి ఈ చిత్రాన్ని

ఫీల్ గుడ్' సినిమా నుంచి 'మమ్మా మియా' పాట విడుదల



టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా అవుతూ తెరకెక్కుతున్న రొమాంటిక్ కామెడీ చిత్రం 'ఫీల్ గుడ్' నుంచి 'మమ్మా మియా' పూర్తి పాటను చిత్ర బృందం విడుదల చేసింది. విశ్వరూప ఫిల్మ్స్ బ్యానర్‌పై దయానంద్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సుచిత్ నిర్మాణంలో సుచిత్, అదితి త్రిపాఠి జంటగా నటించిన ఈ పాట ఆకట్టుకునే సంగీతం, మధురమైన గాత్రంతో ప్రేమలోని మాధుర్యాన్ని ఆవిష్కరిస్తోంది. యువతను ఆకట్టుకునే బాణీ, ఉత్సాహభరితమైన పదాలు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.'వైబ్', 'సింక్', 'ట్రెండ్', 'హైప్' వంటి పదాలతో సాగిపోయే ఈ పాటలో యూత్‌ఫుల్ ఎనర్జీ కనిపిస్తుంది. లవ్‌లోని సరదా, స్నేహం, ధైర్యం, ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా పాటను రూపొందించారు. శాండిల్య పిసపాటి అందించిన మ్యూజిక్, కడలి సత్యనారాయణ సాహిత్యం, తుషార నిలయ, శాండిల్య పిసపాటి పాడిన ఈ పాట నేటి యువత అభిరుచులకు అనుగుణంగా ఫీల్ గుడ్‌గా రూపొందింది. మ్యూజిక్ లవర్స్‌ను ఎట్రాక్ట్ చేసేలా ఉంది.ఈ చిత్రంలో సుచిత్, అదితి త్రిపాఠితో పాటు రవూరి ప్రియాంక, లిఖిత్, రణధీర్ వాసుదేవ్, సైఫాని, దివ్య మోహన్ తదితరులు నటిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేయడానికి చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తోంది. 'మమ్మా మియా' పాట విడుదలతో 'ఫీల్ గుడ్' చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతుందని, యూత్ ఆడియన్స్‌కు కనెక్ట్ చేస్తుందని చిత్ర బృందం ఆశిస్తోంది.

సరైన అవకాశం కోసం ఎదురుచూడొద్దు

-సరైన అవకాశం కోసం ఎదురుచూడటం అతిపెద్ద అపోహ అని చెప్పిన తమన్నా

-వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడమే నిజమైన విజయ రహస్యమని వెల్లడి

-మొదట్లో తానేమీ అద్భుత నటిని కానీ, గొప్ప డ్యాన్సర్ ను కానీ కాదని వ్యాఖ్య

సరైన అవకాశం కోసం ఎదురుచూడటం అనేది అతిపెద్ద అబద్ధమని ప్రముఖ నటి తమన్నా అన్నారు. విజయం సాధించాలంటే వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలే కానీ... పరిపూర్ణమైన అవకాశం వస్తుందని ఎదురుచూస్తూ కూర్చోకూడదని ఆమె స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రయాణం గురించి తమన్నా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.తాను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు గొప్ప నటిని కానీ, అద్భుతమైన డ్యాన్సర్‌ను కానీ కాదని తమన్నా గుర్తుచేసుకున్నారు. పరిశ్రమలోకి వచ్చాక అనుభవం ద్వారానే ప్రతి విషయాన్ని నేర్చుకున్నానని తెలిపారు. ఏదైనా కొత్త విషయం నేర్చుకోవడానికి, దాన్ని ఆచరణలో పెట్టడమే ఉత్తమ మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు.జీవితంలో మనం చేసే ప్రతి పని ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్పుతుందని, అది మన కెరీర్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లడంలో సహాయపడుతుందని వివరించారు. ఖాళీగా కూర్చొని మంచి అవకాశం కోసం ఎదురుచూసే బదులు, దొరికిన అవకాశాలను ఉపయోగించుకోవాలని, అదే నిజమైన విజయ రహస్యమని తమన్నా పేర్కొన్నారు. ప్రస్తుతం తమన్నా సినిమాలు, ఓటీటీ వెబ్ సిరీస్‌లతో కెరీర్‌లో చురుగ్గా కొనసాగుతున్నారు.



విశ్వదేవ్ హీరోగా కొత్త సినిమా అనౌన్స్ మెంట్



"35 చిన్న కథ కాదు" సినిమా ఫేమ్ విశ్వదేవ్ హీరోగా మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ సినిమా శ్రీ తులసి క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 1గా రాబోతోంది. "ముఖచిత్రం" సినిమా ఫేమ్ దర్శకుడు గంగాధర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో నర్సి రాజగిరి అనే కొత్త దర్శకుడు టాలీవుడ్ కు పరిచయమవుతున్నారు. ఈ రోజు మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్ మెంట్ చేశారు. ఒక కొత్త తరహా కాన్సెప్ట్ తో న్యూ టాలెంటెడ్ డైరెక్టర్ నర్సి రాజగిరి ఈ సినిమాను రూపొందించే ఈ సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది. "ముఖచిత్రం" వంటి వైవిధ్యమైన సినిమాను తెరకెక్కించిన దర్శకుడు గంగాధర్ ఈ సినిమాతో నిర్మాతగా మారుతుండటం విశేషం. ముఖచిత్రం సినిమా దర్శకుడిగా గంగాధర్ కు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆ సినిమాతో ఆయన అందరి ప్రశంసలు పొందారు.ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com